జగిత్యాలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు తృటిలో తప్పిన ప్రమాదం



2లో



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 12, అక్టోబర్ 2026 16 పేజీలు

రోజుకు రూ.5 వేల ఖర్చు..



2లో

కరెంటు కోతలు.. రైతుకు వాతలు!

జనరేటర్లతో సాగుపంటలు కాపాడుకునేందుకు తిప్పలు..

డీజిల్‌కు రూ.2 వేలు.. జనరేటర్ అద్దెకు రూ.3 వేలు

కోనరావుపేట, ప్రభాతవార్త: ఓ వైపు సాగు పెట్టుబడులు.. మరోవైపు పెరుగుతున్న నిర్వహణ ఖర్చులు.. వీటికి తోడు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పంటలు చేతికొచ్చే వరకు ఎన్నో వ్యయప్రయాసల కోర్చి సాగు చేస్తున్న అన్నదాతలకు విద్యుత్ కష్టాలు కొత్త భారంగా మారాయి. పంటలు ఎండిపోకుండా కాపాడుకు నేందుకు చివరకు జనరేటర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్లలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపో వడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కొండగట్టులో బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



2లో

రైతు వేదికల్లో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌కు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

ఎల్‌నినో ప్రభావం, ప్రస్తుత పంటల సంరక్షణ పై ముఖ్య మంత్రి మార్గదర్శనం.. యాసంగి సాగు ప్రణాళిక పై రైతులతో ముఖాముఖీ



2లో



ఇంటింటికి విష జ్వరాలే... విజృంభిస్తున్న జ్వరాలు!!

ఇంటికో పీడితుడు ఆపై కుటుంబానికి వ్యాప్తి

ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే ఐ సి యు లకే

పల్లెల్లో పత్తాలేని ఫాగింగ్

2లో

బాబోయ్ జ్వరం

దోమల స్వైర విహారం

- విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు
- కిటకిటలాడుతున్న ఆస్పత్రులు
- ఆందోళనలో జనం

మల్యాల, ప్రభాతవార్త: సూపర్ ఎల్ నీనో ప్రభావంతో అనూహ్యంగా వాతావర్ణ లో భారీ మార్పులు రావడంతో ఒకవైపు వర్షాలు లేక రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొనగా, మరోవైపు జనాలపై విష జ్వరాల పంజా విసురుతోంది, అప్పుడప్పుడు వర్షాలు ఆపై తీవ్ర రూపం దాల్చిన ఎండలు, తెల్లవారుజామున మంచు పొగల వంటి వాతావరణ మార్పులు జరుగుతున్న నేపథ్యంలో పల్లెల్లో ప్రతి ఇంటా జ్వరాలు రాజ్యమేలుతున్నాయి, దీంతో జనాలు కనీసం రెండు మూడు వారాలు జ్వరాల బారిన పడి అవస్థలు పడుతున్నారు, మొదట ఇంటిలో ఒకరికి జ్వరం వచ్చి ఆ తర్వాత కుటుంబం మొత్తం జ్వరాలు వ్యాప్తి చెంది సతమతమవుతున్నారు, స్థానికంగా వైద్యం పొందినా కూడా ఫలితం లేకపోవడంతో పట్టణాలకు వెళుతున్న రోగులకు ప్రైవేట్ ఆస్పత్రులు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి,

రైతు వేదికల్లో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌కు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

ఎల్‌నినో ప్రభావం, ప్రస్తుత పంటల సంరక్షణ పై ముఖ్య మంత్రి మార్గదర్శనం.. యాసంగి సాగు ప్రణాళిక పై రైతులతో ముఖాముఖీ



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం, అక్టోబర్ 12న ఉదయం 11:30 గంటల నుంచి రైతులతో నిర్వహించనున్న వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లాలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.ఎల్‌నినో ప్రభావం, ప్రస్తుతం సాగులో ఉన్న పంటల సంరక్షణ, రాబోయే యాసంగి సీజన్‌లో పంటల సాగు ప్రణాళికతో పాటు వ్యవసాయానికి సంబంధించిన వివిధ అంశాలపై ముఖ్యమంత్రి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడ నున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ సంబంధిత అంశాలపై మార్గదర్శనం చేయడంతో పాటు, వారితో ముఖాముఖి నిర్వహించి వారి అభిప్రాయాలను సేకరించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కలిగిన అన్ని రైతు వేదికల్లో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మండల అధికారులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన రైతు వేదికల్లో నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు ముందుగానే రైతు వేదికలకు చేరుకుని, కార్యక్రమం సజావుగా నిర్వహిం చేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ముందస్తుగా సమాచారం అందించి, వారు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, యాసంగి పంటల సాగు ప్రణాళికపై మార్గదర్శనం అందనున్న నేపథ్యంలో రైతుల భాగస్వామ్యం కీలకమని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

కరెంటు కోతలు.. రైతుకు వాతలు!

జనరేటర్లతో సాగుపంటలు కాపాడుకునేందుకు తిప్పలు..

రోజుకు రూ.5 వేల ఖర్చు

డీజిల్‌కు రూ.2 వేలు.. జనరేటర్ అద్దెకు రూ.3 వేలు



కోనరావుపేట, ప్రభాతవార్త: ఓ వైపు సాగు పెట్టుబడులు.. మరోవైపు పెరుగుతున్న నిర్వహణ ఖర్చులు.. వీటికి తోడు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పంటలు చేతికొచ్చే వరకు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి సాగు చేస్తున్న అన్నదాతలకు విద్యుత్ కష్టాలు కొత్త భారంగా మారాయి. పంటలు ఎండిపోకుండా కాపాడుకునేందుకు చివరకు జనరేటర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్లలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగునీరు అందించేందుకు జనరేటర్లను వినియోగిస్తుండటంతో రోజుకు వేలాది రూపాయలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇప్పటికే సాగు కోసం చేసిన పెట్టుబడులతో సతమతమవుతున్న రైతులకు ఈ అదనపు వ్యయం గుదిబండగా మారింది.

కరెంటు కోసం ఎదురుచూపులు.. పంటల కోసం ఆరాటం!

వ్యవసాయంలో నీరే కీలకం. పంట ఎదుగుదల దశలో సకాలంలో నీరు అందకపోతే దిగుబడిపై ప్రభావం పడే ప్రమాదం ఉంది. దీంతో విద్యుత్ సరఫరా కోసం ఎదురుచూస్తూ పంటలను ఎండిపోనివ్వలేని రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. మరిమడ్లకు చెందిన రైతు ఆకుల చిన్న నర్సయ్య పరిస్థితి ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలకు నీరు అందించేందుకు జనరేటర్‌ను వినియోగిస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో పంటలను కాపాడుకునేందుకు జనరేటర్ సాయంతో సాగునీరు పారించాల్సి వస్తోందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

రోజుకు రూ.5 వేల తడిసి మోపెడు!

జనరేటర్‌తో సాగునీరు అందించాలంటే రైతుకు అదనపు ఖర్చు తప్పడం లేదు. డీజిల్ కోసం రోజుకు సుమారు రూ.2 వేలు వెచ్చించాల్సి వస్తుండగా, జనరేటర్ అద్దె రూపంలో మరో రూ.3 వేలు చెల్లించాల్సి వస్తోందని చిన్న నర్సయ్య తెలిపాడు. ఈ లెక్కన రోజుకు రూ.5 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోయాడు. సాధారణంగా విద్యుత్ మోటారుతో నీటిని అందించాల్సిన రైతు, విద్యుత్ అంతరాయాల కారణంగా జనరేటర్‌పై ఆధారపడటంతో సాగు వ్యయం భారీగా పెరుగుతోంది. పంటకు నీరు అందించేందుకు పెట్టే ఈ అదనపు ఖర్చు రైతుకు ఆర్థికంగా భారంగా మారుతోంది. ఎన్ని రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందోనన్న ఆందోళన రైతును వెంటాడుతోంది.

పెట్టుబడులపై పెట్టుబడులు.. అన్నదాతకు తప్పని కష్టాలు!

విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులతో ఇప్పటికే వ్యవసాయం భారంగా మారింది. పంటల సాగు కోసం అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులకు విద్యుత్ కోతలు మరింత ఇబ్బందికరంగా పరిణమించాయి. పంటలకు అవసరమైన సమయంలో నీరు అందించకపోతే దిగుబడి తగ్గే ప్రమాదం ఉండటంతో రైతులు మరో మార్గం లేక అదనపు ఖర్చుకు సిద్ధపడుతున్నారు. జనరేటర్లకు డీజిల్ కొనుగోలు చేయడం, అద్దె చెల్లించడం వల్ల రోజువారీ సాగు వ్యయం పెరుగుతోంది. పంట చేతికొస్తేనే పెట్టిన పెట్టుబడులు తిరిగి వస్తాయన్న ఆశతో రైతులు కష్టాలను భరిస్తున్నారు. అయితే, విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల పెరుగుతున్న అదనపు ఖర్చులు తమ ఆదాయాన్ని హరించివేస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

అధికారులు స్పందించాలి.. విద్యుత్ కష్టాలు తీర్చాలి!

మరిమడ్లలో వ్యవసాయ విద్యుత్ సరఫరా పరిస్థితిపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, విద్యుత్ అంతరాయాలకు గల కారణాలను గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పంటలకు నీరు అందించాల్సిన కీలక సమయంలో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. జనరేటర్ల కోసం రోజుకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన దుస్థితి నుంచి తమను గట్టెక్కించాలని వేడుకుంటున్నారు. రైతులకు సకాలంలో, సక్రమంగా విద్యుత్ అందితే అదనపు ఖర్చులు తగ్గడంతోపాటు పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

పంటను కాపాడుకోవాలా.. ఖర్చులను భరించాలా?

విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో రైతులు పంటలను కాపాడుకునేందుకు అదనపు భారాన్ని మోయాల్సి వస్తోంది. జనరేటర్ నడిపితే డీజిల్, అద్దె ఖర్చులు.. నడపకపోతే పంటకు నీరు అందని పరిస్థితి. ఈ రెండింటి మధ్య రైతులు సతమతమవుతున్నారు. మరిమడ్లలో నెలకొన్న విద్యుత్ సమస్యకు అధికారులు త్వరితగతిన పరిష్కారం చూపి, వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే సాగు ఖర్చులు మరింత పెరిగి రైతులపై ఆర్థిక భారం పెరిగే ప్రమాదం ఉందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కొండగట్టులో బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

మల్యాల, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో దేవి శరన్నవరోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి, ఈ సందర్భంగా, ఆలయ అర్చకులు ఏర్పాటు చేసిన వేదికపై అమ్మవారిని శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి అమ్మవారికి ఇంకో మార్చన, ఒడిబియ్యం సమర్పణ ప్రత్యేక పూజలు నిర్వహించారు, దీంతో కొండగట్టు అంజన్న ఆలయానికి తరలివచ్చిన భక్తులుశ్రీ స్వామివారి ఆలయంలో దర్శనం తో పాటు దుర్గాదేవి దర్శించుకున్నారు,



జ్వరాల పంజా

ఇంటింటికి విష జ్వరాలే... విజృంభిస్తున్న జ్వరాలు!!

ఇంటికో పీడితుడు ఆపై కుటుంబానికి వ్యాప్తి

ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే ఐ సి యు లకే

దోమల స్వైరవిహారం... పల్లెల్లో పత్తాలేని ఫాగింగ్

మల్యాల, ప్రభాతవార్త: సూపర్ ఎల్ నీనో ప్రభావంతో అనూహ్యంగా వాతావర్నణ లో భారీ మార్పులు రావడంతో ఒకవైపు వర్షాలు లేక రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కరువు పరిస్థితులు నెలకొనగా, మరోవైపు జనాలపై విష జ్వరాల పంజా విసురుతోంది, అప్పుడప్పుడు వర్షాలు ఆపై తీవ్ర రూపం దాల్చిన ఎండలు, తెల్లవారుజామున మంచు పొగల వంటి వాతావరణ మార్పులు జరుగుతున్న నేపథ్యంలో పల్లెల్లో ప్రతి ఇంటా జ్వరాలు రాజ్యమేలుతున్నాయి, దీంతో జనాలు కనీసం రెండు మూడు వారాలు జ్వరాల బారిన పడి అవస్థలు పడుతున్నారు, మొదట ఇంటిలో ఒకరికి జ్వరం వచ్చి ఆ తర్వాత కుటుంబం మొత్తం జ్వరాలు వ్యాప్తి చెంది సతమతమవుతున్నారు, స్థానికంగా వైద్యం పొందినా కూడా ఫలితం లేకపోవడంతో పట్టణాలకు వెళుతున్న రోగులకు ప్రైవేట్ ఆస్పత్రులు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి, జ్వరంతో ఆసుపత్రికి వెళితే ఏకంగా అడ్మిట్ చేసుకొని ఐసియులకు పంపుతున్నారు, మామూలు జ్వరం కోసం వెళ్లిన రోగులను వివిధ రకాల పరీక్షలు తదుపరి అడ్మిట్ చేస్తే తప్ప రోగం తగ్గదని ఆసుపత్రుల్లో చేర్పించుకోవడంతో వేల రూపాయల ఖర్చు చేయాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మల్యాల మండలంలో దగ్గు, జలుబుతో మొదలయి ఒళ్ళు నొప్పులతో విపరీతమైన జ్వరాలతో ప్రతి గ్రామాన అనేక మంది మంచాన బారిన పడుతున్నారు, స్థాన్నికగా జ్వరాలు నయం కాకపోవడంతో అనేకమంది జగిత్యాల , కరీంనగర్ పట్టణాల లోని ప్రైవేట్ ఆసుపత్రి కు పరుగులు పెడుతున్నా రు, గ్రామాల్లో జ్వరాల బారిన పడిన వారి సంఖ్య రోజుకి విరిగిపోతుం డడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు సైతం జ్వరాల బారిన పడగా ఓ ప్రైవే ట్ పాఠశాల లో నిర్వహించాల్సిన అంతర్గత పరీక్షలను కూడా జ్వరాల వల్ల వాయిదా వేయాల్సి వచ్చింది, ఇదిలా ఉండగా అన్ని గ్రామాలలో జ్వరాల బారిన జనాలు అవస్థలు పడుతుండగా, గ్రామాల్లో పారిశుధ్యం, దోమల నివారణకు ఫాగింగ్ చేయకపోవడం దోమలు స్వైరా విహారం చేస్తున్నాయి, తెలంగాణలో అత్యంత ఖరీదైన రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ, దసరా పండుగ సందర్భంలో అనేకమంది ఆసు పత్రుల్లో మరి కొందరు ఇళ్లలో జ్వరాలతో అవస్థలు పడుతున్నారు, అనేక మందికి కొద్దిపాటి జలుబుతో జ్వరం వచ్చి ఇంతకీ తగ్గకుండా చివరికి టైఫాయిడ్ జ్వరం రావడం పలువురిని కలవరపెడుతుంది, అంతేకా కుండా అనేకమందికి జ్వరాలతో పాటు ప్లేట్లెట్స్ కూడా తగ్గి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, వైద్య ఆరోగ్యశాఖ గ్రామాలలో విష జ్వరాలపై సర్వే నిర్వహించి వైద్య శిబిరాలను నిర్వహించాల్సిందిగా ప్రజలు కోరుతు న్నారు, అంత కాకుండా గ్రామా లలో పంచాయతీలు కూడా పరిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ వహించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని కూడా పలువురు కోరుతున్నారు,

జగిత్యాలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్డులో గల బ్యాంకెట్ హాల్ ను ఆదివారం ప్రారంభోత్సవానికి వెళ్లిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు తృటిలో లిఫ్ట్ ప్రమాదం తప్పింది . మంత్రి రెండవ అంతస్తుకు చేరుకున్న రూ. అనంతరం మరి కొంతమందిని తీసుకొని రానుగా అందులో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి భర్త శ్రీను, మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్ రావు, గన్‌మెన్లతో ప్రారంభమైన లిఫ్ట్ అధిక బరువుతో వైర్ రోప్ తెగి ఆకస్మాత్తుగా కిందకి జారింది. ఈ ప్రమాదంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముఖేష్ కన్నా కు స్వల్ప గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లిఫ్ట్ ప్రమాదం నుండి బయట పడగా రెండవ సారి కూడా లిఫ్ట్ ప్రమాదం తృటిలో తప్పడం పట్ల అందరు ఊపిరి పీల్చుకున్నారు..



బూట్లతో ఆలయంలోనికి వెళ్లిన గ్రామ సర్పంచ్..

గ్రామంలో సర్వత్ర ఆగ్రహం.. రాష్ట్ర ఫిషర్‌మెన్ కార్యదర్శి రాకేష్ అధికారులకు ఫిర్యాదు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: నాటి రాజుల కాలం నుండి.. నేటి ప్రజాస్వామ్య పాలన వరకు.. యధారాజా.. తధా ప్రజా.. ప్రజలను పాలించే రాజు ఏదైతే ఆచరిస్తాడో.. ప్రజలు కూడా దానినే ఆచరిస్తారని పెద్దలు చెబుతుంటారు. ఆ గ్రామ సర్పంచ్ అసలే హిందూ దైవ భక్తి గల బిడ్డ.. ఆపైన ఆ గ్రామానికి రెండోసారి సర్పంచ్.. గ్రామంలో పలు ఆలయాలు ఉన్నాయి.. ఆ గ్రామంలోని పురాతన శివాలయంలో చిన్న చిన్న మరమ్మత్తులు చేస్తుండగా.. గ్రామ సర్పంచ్ నేనే రాజు.. నేనే మంత్రి.. అన్న ఆనాలోచిత విధానంతో సాక్షాత్తు ఆ పరమశివుని ఆలయంలోనికే బూట్లు (షూస్) వేసుకుని వెళ్లిన సంఘటన ఆ గ్రామంతో పాటు మండలంలో ఆదివారం సర్వత్ర హిందూ దేవుళ్లను పూజించే భక్తుల మనోభావాలను కలిచివేసిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని శివాలయంలో చోటుచేసుకుంది. ఈ సంఘటన పూర్వ పరాల్లోకి వెళ్తే.. కోరపల్లి గ్రామ ప్రథమ పౌరుడిగా ఉండవల్సిన సర్పంచ్ కందికట్ల మధుసూదన్ తన విచక్షణను కోల్పోయి.. తెలిసి చేసాడో.. తెలియక చేసాడో.. ఒక్కసారిగా ఆరుబయట బూట్లు విడవకుండానే ఆలయంలోనికి పాదరక్షలతో వెళ్లడంతో గ్రామ ప్రజలు హిందూ భక్తుల మనోభావాలను సర్పంచ్ కాలరాస్తున్నాడు.. ఆగ్రహం చేస్తుండగా ఇదే గ్రామానికి చెందిన ఫిషర్‌మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్ సర్పంచ్ ఆలయంలోనికి బూట్లు ధరించి వెళ్లడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రజల భక్తి విశ్వాసాలను ఆధ్యాత్మికత చింతనను కాలరాస్తూ సర్పంచ్ మధుసూదన్ చేసిన దురదృష్టకర సంఘటనపై ఆయన జిల్లా, రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మీడియాకు ప్రకటన విడుదల చేస్తూ గ్రామానికి ఆదర్శంగా ఉండల్సిన వ్యక్తి ప్రజల మనోభావాలను ముఖ్యంగా అన్ని మతాల ప్రజల మత విశ్వాసాలను గౌరవించాలని, దేవత ఆలయాలకు పవిత్ర ప్రదేశాలకు వెళ్లినప్పుడు ఆరుబయట పాదరక్షలు విడిచి నీటితో కాళ్లను శుభ్రం చేసుకోని, ఆలయంలో అడుగుపెట్టే సాంప్రదాయం హిందూ ధర్మంలో



ఉందని రాకేష్ ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామ సర్పంచ్ ఇప్పటికైన తన వ్యవహార శైలి మార్చుకుని గ్రామ ప్రజలకు ఆదర్శంగా వ్యవహరించాలని రాకేష్ హితబోధచేసారు. ఈ పాదరక్షలతో ఆలయంలోపలికి వెళ్లిన సంఘటన సర్వత్ర మండంలో చర్చానీయంశంగా మారింది.

నేరాలు-దారుణాలు



బాధిత కుటుంబానికి 25వేల ఆర్థిక సహాయం..

అందించిన వెల్ఫేర్ అసోసియేషన్..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన ఎల్ఐసి సీనియర్ ఏజెంట్ మంద భాస్కర్ ఈ నెల 9న అనారోగ్యంతో మృతి చెందగా, హుజూరాబాద్ ఎల్ఐసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నర్సింహారెడ్డి, సంఘం సభ్యులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు 25వేల రూపాయల ఆర్థిక సహాకారాన్ని అందజేసారు. అంతకుముందే మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన భార్య, పిల్లలకు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్, నర్సింహారెడ్డిలు మాట్లాడుతూ జీవితభీమా ఏజెన్సీనే దైవంగా భావించి ఇంతకాలం కుటుంబాన్ని పోషించుకున్న మందభాస్కర్ ఆకాల మరణం తన కుటుంబానికి తమ ఆసోసియేషన్‌కు తీరని లోటు అన్నారు. వంద లాది కుటుంబాలకు జీవితభీమా చేయించి ఆపత్కాలంలో ఆ కుటుంబాలను ఆదుకున్న ఘనత మృతుడు భాస్కర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్స్ కొండ తిరుపతి, బంటు కుమారస్వామి, కుమరాస్వామి, యేబూషి శ్రీనివాస్, వడ్డె రమేష్, జక్కె శ్రీనివాస్, బరిగే భిక్షపతి, రఘులతో పాటు పలువురు పాల్గొన్నారు.

దివి నుండి.. భూవిపైన.. కాలుమోపిన అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ కనుకదుర్గమ్మ..

తొలిరోజు శ్రీ బాల త్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనం.. అంబారంటుతున్న సంబరాలు..



జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: దక్షిణ భారతంలో ముక్కోటి దేవత ఆలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న తెలంగాణ రాష్ట్రం నలుమూలాల నిత్యం ఏదో ఒక చోట ప్రపంచ శాంతికోసం భూమిపై జీవిస్తున్న సకాల జీవుల అభిష్టసిద్ధి కోసం ఉత్సవాలు.. పవిత్రోత్సవాలు.. బ్రాహ్మోత్సవాలు, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దుర్గామాత నవరాత్రుల దీక్షలు ధరించిన మహిళలు, పురుషులు వందల సంఖ్యలో అమ్మవారి వివిధ రూపాలలో సృష్టించబడ్డ విగ్రహా మూర్తులను బాజాభజంత్రీలతో.. మేళాతాళాలతో డిజె సౌండ్ ప్రతిధ్వనుల మధ్య వేదికల వద్దకు తీసుకువచ్చి వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య వందల సంఖ్యలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించడంతో ఆ దివి నుండి భూవిపైకి వచ్చి కాలుమోపిన అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. శ్రీ కనకదుర్గమ్మ.. శ్రీ బాలత్రిపుర సుందరదేవిగా భక్త జనులకు కొంగు బంగారంగా దర్శనమివ్వడంతో పట్టణాలలో, పల్లెల్లో సంబరాలు అంబరాన్నంటాయి. కరీంనగర్ పాత జిల్లా వ్యాప్తంగా అటు పట్టణాలలో, ఇటు గ్రామాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదివారం ప్రారంభమయ్యాయి. హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమై పూజలందకుంటున్నారు. హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో పదుల సంఖ్యలో అమ్మవారి అతిభారీ విగ్రహాలను ప్రతిష్టించారు. గ్రామాలలో గ్రామాగ్రామాన ఒకటి లేక రెండు విగ్రహాలను దుర్గామాత భక్తులు ప్రతిష్టించుకున్నారు. నిన్న మొన్నటి వరకు శ్రీ గణేష శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిసిన వెంటనే అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు రావడంతో భక్తుల ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. జమ్మికుంట పట్టణంలో విశ్వేశ్వర ఆలయ ప్రాంగణం, హౌసింగ్ బోర్డు కాలనీ, సుభాష్ నగర్, దుర్గాకాలనీ, పద్మశాలి వీధి, మోత్కులగూడెం, కృష్ణకాలనీ, ఎంప్లాయిస్ కాలనీ, కొత్తపల్లి, రామన్నపల్లి, ధర్మారం, ఆబాది జమ్మికుంట హుజూరాబాద్ పట్టణంలో శివాలయం, మారుతి నగర్, సాయిబాబా ఆలయం, బండా అంకూస్ వాడ, విద్యానగర్, ప్రతాపవాడ, బోర్నపల్లి, కన్యక పరమేశ్వరి ఆలయం, రంగనాయకుల గుట్ట, ఇప్పల్ నర్సింగాపూర్, బోర్నపల్లి, బుడిగజంగాల కాలనీ, కొత్తపల్లి ప్రాంతాలలో భారీ సంఖ్యలో కన్నుల మురిమిట్లు కొలిపే విధంగా అమ్మవారి రూపాలను ఉత్సవ కమిటీలు ప్రతిష్టించాయి. వీటికి తోడు గ్రామాలలో వందల సంఖ్యలో విగ్రహా ప్రతిష్టలు చేసారు. తొమ్మిది రోజుల పాటు జరిగే నవరాత్రి ఉత్సవాలు ఆయా కమిటీలు పోలీసులు విధించిన నియమ నిబంధనలకు కట్టుబడి జరుపుకోవాలని హుజూరాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి ఆధేశాలు జారీ చేసారు. తొలిరోజు శ్రీ బాలత్రిపుర సుందరి దేవిగా, రెండోవ రోజు శ్రీ గాయత్రిదేవిగా, మూడోవ రోజు శ్రీ అన్నపూర్ణదేవిగా, నాల్గోవ రోజు శ్రీ మహాచంఢీదేవిగా, ఐదోవ రోజు శ్రీ లలిత త్రిపుర దేవిగా, ఆరోవ రోజు శ్రీ సరస్వతి దేవిగా, ఏడోవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవిగా ఎనిమిదోవ రోజు శ్రీ దుర్గాదేవిగా, తొమ్మిదోవ రోజు శ్రీ మహిశసుర మర్దనిదేవిగా, చివరి రోజు శ్రీ రాజరాజేశ్వర దేవిగా అమ్మవార్ల రూపాలు దర్శనమివ్వనున్నాయి. హౌసింగ్ బోర్డు కాలనీ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కాలనీ వాసులు గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణగౌడ్, రూరల్ సిఐ పులి వెంకట్, హుజూరాబాద్ పట్టణ సిఐ కర్ణాకర్, రూరల్ సిఐ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో గట్టి భద్రత ఏర్పాట్లు చేసారు.



ఎస్‌జీఎఫ్ యునైటెడ్ కరీంనగర్ జిల్లా తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో మాస్టర్ తైక్వాండో క్లబ్ విజయభేరి..

7 బంగారు, 3 రజత పతకాలతో సత్తా చాటిన కోరుట్ల క్రీడాకారులు.

రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత..



కోరుట్ల, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ యునైటెడ్ కరీంనగర్ జిల్లా తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో మాస్టర్ తైక్వాండో క్లబ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ తెలంగాణ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన అకాడమీ క్రీడాకారులు మొత్తం 7 బంగారు పతకాలు, 3 రజత పతకాలు సాధించి సత్తా చాటారు. ఈ విజయంతో పలువురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లకు అర్హత సాధించారు. ఈ పోటీల్లో అకాడమీ తరఫున మొత్తం 20 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్14 విభాగంలో ఐదు బంగారు పతకాలు, రెండు రజత పతకాలు సాధించగా, అండర్17 విభాగంలో రెండు బంగారు పతకాలు, ఒక రజత పతకం సాధించారు. మొత్తంగా 10 పతకాలను కైవసం చేసుకుని అకాడమీ క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకున్నారు. విజేతలకు జగిత్యాల జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి చక్రధర్ చేతుల మీదుగా పతకాలను అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత అండర్14 విభాగంలో బంగారు పతకాలు సాధించిన ఐదుగురు క్రీడాకారులు ఈ నెలలో జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. అండర్17 విభాగంలో బంగారు పతకాలు సాధించిన ఇద్దరు క్రీడాకారులు ఈ నెలలో వికారాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు, నేషనల్ కోచ్, నేషనల్ రిఫరీ, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు నావనంది రమేష్ తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ జి. సంతోష్ కుమార్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు కె. గంగారావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో కోరుట్ల విద్యార్థిని

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కోరుట్లకు చెందిన విద్యార్థిని ఎస్. హిమానీ, గైడ్ టీచర్ చందా నాగరాజుతో కలిసి న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో గల భారత్ మండపం వేదికగా అక్టోబర్ 12 నుంచి 14, 2026 వరకు నిర్వహించనున్న 12వ జాతీయ స్థాయి ఎన్ఎల్ఈపిసి 2026 ఇన్‌స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొంటున్నారు. ఈ ప్రదర్శనలో విద్యార్థిని ఎస్. హిమానీ "మేనేజ్డ్ అక్విఫర్ రీఛార్జ్ అండ్ రేజువేనాటింగ్ రివర్స్ " (భూగర్భ జలాల పునర్భరణ ద్వారా నదుల పునరుజ్జీవనం) అనే వినూత్న సైన్స్ ప్రాజెక్టును ప్రదర్శిస్తున్నారు. భూగర్భ జలమట్టాలను పెంపొందించడం, వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం, నదుల పునరుజ్జీవనానికి తోడ్పడటం వంటి అంశాలను ఈ ప్రాజెక్టు ద్వారా వివరించనున్నారు. రీచార్జ్ బోర్‌వెల్స్, ఇంజెక్షన్ బోర్‌వెల్స్, రీచార్జ్ పిట్స్, బౌల్డర్ చెక్‌డ్యామ్‌ల వంటి పద్ధతుల ద్వారా నీటి సంరక్షణకు ఉన్న అవకాశాలను ప్రాజెక్టులో పొందుపరిచారు. జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శనలో పాఠశాల తరఫున పాల్గొంటున్న విద్యార్థిని ఎస్. హిమానీని, గైడ్ టీచర్ చందా నాగరాజును పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్ అండ్ జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎం . రాజశేఖర్ అభినందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచన, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి ప్రాజెక్టులు ఎంతగానో దోహదపడతాయన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా విద్యార్థినిని, గైడ్ టీచర్‌ను అభినందించారు. జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల, నదుల పునరుజ్జీవనం వంటి సమాజానికి ఉపయోగపడే అంశంపై ప్రాజెక్టును రూపొందించి జాతీయ స్థాయి వేదికపై ప్రదర్శించడం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

హలో శ్రీనివాస్.. ఛలో కోరుట్ల..

శ్రీనివాసులు సేవా సంస్థ మూడవ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ..



కోరుట్ల, ప్రభాతవార్త : తెలంగాణ శ్రీనివాస సేవా సంస్థ ఆధ్వర్యంలో మూడోవ వార్షికోత్సవ పోస్టర్ ను కోరుట్ల పట్టణంలోని జిఎస్ గార్డెన్లో ఆవిష్కరించారు. శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2024 లో శ్రీనివాసుల సేవా సంస్థ మొదటి వార్షికోత్సవం కరీంనగర్లోని టీటీడీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించామన్నారు. అలాగే రెండవ శ్రీనివాస సేవా సంస్థ వార్షికోత్సవము కరీంనగర్ పివిఆర్ ప్లాజా ఫంక్షన్ ప్లాజా లో నిర్వహించడం జరిగిందని, మూడవ శ్రీనివాస సేవా సంస్థ వార్షికోత్సవము ఈనెల 25 అక్టోబర్ జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో జి ఎస్ గార్డెన్లో నిర్వహిస్తున్నామన్నారు.. ఈ సంస్థ ఏర్పడి మూడు సంవత్సరాల నుండి ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో ఎంతో చైతన్యాన్ని చేస్తున్నామన్నారు.. గత సంవత్సరం జరిగిన వార్షికోత్సవంలో ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డులు సాధించుకున్నామన్నారు. ఈ సంవత్సరం జరిగే వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కోరుట్ల శ్రీనివాస సలహా మండలి ఆధ్వర్యంలో జిఎస్ గార్డెన్ వేదిక కానున్నదని, వార్షికోత్సవానికి ప్రతి ఒక్క శ్రీనివాసులు తనతో పాటు మరో ఇద్దరు శ్రీనివాసులు తప్పకుండా తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీరాముల శ్రీనివాస్, నీలి శ్రీనివాస్, బెజ్జరపు శ్రీనివాస్ కోశాధికారి తూం శ్రీనివాస్ రావు చిలుక శ్రీనివాస్, ఓడ్నాల శ్రీనివాస్, సంగ శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్, గాంధారి శ్రీనివాస్ అడ్వకేట్ ఇల్లందుల శ్రీనివాస్ బాజోజి శ్రీనివాస్ బెజ్జంకి శ్రీనివాసరావు పోతుగంటి శ్రీనివాస్ గౌడ్ ఆర్మూర్ శ్రీనివాస్ పైడ శ్రీనివాస్, ఇజ్జగిరి శ్రీనివాస్,పొన్నం శ్రీనివాస్, జాగిరాల శ్రీనివాస్, రంగా శ్రీనివాస్, ఐలాపూర్ శ్రీనివాస్ గౌడ్ పాక శ్రీనివాస్, కటకం శ్రీనివాస్, చింత శ్రీనివాస్, గాజుల శ్రీనివాస్, ఒటారి శ్రీనివాస్ గౌతమ్ విశిష్ట తదితరులు పాల్గొన్నారు..

ప్రారంభమైన రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల,మహిళల అత్యాపాత్య క్రీడలు

కోరుట్ల, ప్రభాతవార్త :



రాష్ట్రస్థాయి అత్యాపాత్య క్రీడలు స్థానిక కోరుట్ల మినీ స్టేడియంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలలో తెలంగాణలోని 19 జిల్లాల క్రీడాకారులు పాల్గొనగా, తెలంగాణ అత్యాపాత్య సెక్రెటరీ ముఖేష్, జగిత్యాల జిల్లా అత్యాపాత్య ప్రెసిడెంట్ డాక్టర్ వాసం నవీన్ కుమార్, సెక్రటరీ కొక్కుల రాజేష్, మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ లు మాట్లాడుతూ క్రీడలు మన జీవితంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, క్రీడలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, మానసిక ఉల్లాసం కూడా కలుగుతుందన్నారు. ప్రతిరోజూ ఆటలు ఆడటం వల్ల శరీరం దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుందని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, ఐకమత్యం, జట్టుగా పనిచేసే గుణాలు అలవడతాయన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం పెరుగుతుందని, చదువుతో పాటు క్రీడలకు కూడా విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడల్లో ప్రతిభ చూపడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందవచ్చని, క్రీడలు ఆరోగ్యానికి, ఆనందానికి, విజయానికి మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల స్పోర్ట్స్ క్లబ్ గౌరవ సలహాదారులు గంగాధర్, లక్ష్మీనారాయణ, ఆల్ రౌండర్ గంగాధర్, గౌరవ అధ్యక్షులు ఎంఏ బారి, అధ్యక్షులు గిన్నెల విద్య సాగర్, సెక్రెటరీ జక్కుల నవీన్, పేట సెక్రెటరీ అశోక్, కోరుట్ల మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ జిల్లాల సెక్రెటరీలు, కోరుట్ల పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



సూర్య ప్రభ వాహనాలపై స్వామివారు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర అష్టలక్ష్మి ఆలయాల్లో స్వామి వారు సూర్య ప్రభ వాహనాలపై ఊరేగారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టగా స్వామివారి రథ యాత్రకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళహారతులో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ ఈవో విక్రం గౌడ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, ఆలయ చైర్మన్ యతి రాజం నరసయ్య, పలు ఆలయాల నిర్వాహకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భీమారం మండలంలో వైభవంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన

మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు..

ఆధ్యాత్మిక శోభతో గ్రామాలు



భీమారం, ప్రభాతవార్త : భీమారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మన్నెగూడెంలో శ్రీ మాత సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించగా, మండలంలోని ఇతర గ్రామాల్లో సాయంత్రం అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ మండపాలను రంగురంగుల విద్యుద్దీపాలు, పూలతో అందంగా అలంకరించడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. దుర్గామాత ప్రతిష్ఠాపనతో గ్రామాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల దుర్గామాత మండపాల నిర్వాహకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో గంగరాజం మృతి

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి

భీమారం, ప్రభాతవార్త : కుటుంబానికి అండగా నిలిచి, ఆర్థికంగా ఆదుకోవాలనే ఆశతో విదేశాలకు వెళ్లిన ఓ వ్యక్తి అకాల మరణం చెందడంతో భీమారం మండల కేంద్రంలో విషాదం నెలకొంది. మండల కేంద్రానికి చెందిన ఇండ్ల గంగరాజు (45) యూఏఈలోని అబుదాబిలో ఓ కంపెనీలో పనిచేస్తుండగా, ఈ నెల 4వ తేదీన గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతదేహం ఆదివారం స్వగ్రామానికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. అనంతరం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. గంగరాజానికి భార్య జల, కుమార్తెలు పూజ, మల్లిక, కుమారుడు మహేశ్ ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన గంగరాజం కుటుంబ పోషణ కోసం విదేశాలకు వెళ్లి మృతి చెందడంతో భార్యాపిల్లలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కుటుంబానికి జీవనాధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. గంగరాజం కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బహుజన బతుకమ్మ వేడుకను జయప్రదం చేయాలి

రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం.. 15న పెద్దపల్లిలో వేడుకలు..

అమరవీరుల స్థూపం వద్ద ప్రచార కరపత్రాల విడుదల

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 15న నిర్వహించనున్న బహుజన బతుకమ్మ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం విజ్ఞప్తి చేశారు. ఆదివారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపం దగ్గర కార్యక్రమ ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాల్లో కార్పొరేట్ సంస్థల ఆధిపత్యం, విద్యా వ్యాపారం, ప్రశ్నపత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా యువతరం పోరాటాలు ఉధృతమవుతున్నాయని అన్నారు. దేశంలోని మౌలిక సమస్యల పరిష్కారం కోసం యువతతో కలిసి అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బహుజన అస్తిత్వ పోరాటాలను ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా అక్టోబర్ 15న పెద్దపల్లి అయ్యప్ప గుడి వద్ద బహుజన బతుకమ్మ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహుజన బతుకమ్మ నిర్మాణ కమిటీ చైర్మన్ కామ్రేడ్ విమలక్క, అరుణోదయ సంస్థ బృందం ఈ కార్యక్రమానికి హాజరవుతారని వివరించారు. ప్రజలంతా ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



ఏఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు బుద్దుల రమేష్, విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, అరుణోదయ రాష్ట్ర నాయకులు సిహెచ్ యాకూబ్, తిరి బాలకృష్ణ, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య, జిల్లా నాయకుడు కే రాజు, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్ల గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రజక సంఘం నూతన కమిటీ ఏర్పాటు

రజకుల సంక్షేమానికి సమష్టిగా కృషి చేయాలి..

మండలాధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్

సుల్తానాబాద్, ప్రభాతవార్త: సుల్తానాబాద్ పట్టణ రజక సంఘం నూతన కమిటీని మండలాధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. రజకులంతా ఐక్యంగా ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని నిట్టూరి శ్రీనివాస్ సూచించారు. పేద రజక కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రుణాలు అందేలా కృషి చేయాలని, చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు, ధోబీఘాట్ల ఆధునికీకరణ కోసం సమష్టిగా పోరాడాలని ఆయన అన్నారు. నూతన కమిటీకి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. నూతన కమిటీ ఇలా.. పట్టణ అధ్యక్షుడిగా నిట్టూరి మైసయ్య, ఉపాధ్యక్షులుగా నిట్టూరి అంజయ్య, నిట్టూరి దీపక్, ప్రధాన కార్యదర్శిగా తోటపల్లి సంతోష్, క్యాషియర్‌గా కొత్తకొండ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా నిట్టూరి రాజేశం, ముఖ్య సలహాదా రుగా నిట్టూరి కృష్ణ, ప్రచార కార్యదర్శిగా చాతల శివ, కార్యవర్గ సభ్యులుగా నిట్టూరి కనకయ్య, బూత్కూరి శంకర్, సల్వాది ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో అర్జున్, సది, సామి, రాజయ్య, రవీందర్, సంపత్, శంకర్, రాజేశంతోపాటు రజక సంఘం పెద్దలు, యువ నాయకులు, సభ్యులు, వివిధ గ్రామాల రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన నవదుర్గమ్మ ఆగమన సంబరం...

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా కేంద్రం గోవిందుపల్లి నవదుర్గ పీఠ క్షేత్రం యందు నెలకొల్పేందుకు తీసుకుని వెళ్లే శోభాయాత్ర నగర వీధుల్లో శోభను సంతరించుకుని, వివిధ రకాల వాయిద్యాలు, వేద పఠనం, చిన్నారుల శాస్త్రీయ నృత్యాలు, మహిళ మంగళ హారుతులతో భక్తుల అమ్మ వారి భజన కీర్తనలతో నవదుర్గమ్మ శోభాయాత్ర కన్నుల పండువగా కొనసాగింది, 2 వేల మంది భవాని దీక్షలు తీసుకొనే వారితో పీఠ క్షేత్రం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. ఈ తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలలో ప్రతి రోజు భక్తుల కు ఉచిత వాహన సదుపా యాలు, అన్నదానం నిర్వహి స్తారని నిర్వాహకులు తెలిపా రు. ఈ శోభాయాత్ర లో జగి త్యాల తొలి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ , కస్తూరి శ్రీనివాస్, అనుమల్ల చంద్రం, అంగరి నాగరాజు, అంగరి విజయ్, భూసా ఉమాపతి, అనుమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





అవయవ దాతలే నిజమైన హీరోలు

ప్రభుత్వవిప్ విజయరమణారావుఘనంగా సదాశయ ఫౌండేషన్ 18వ వార్షికోత్సవం... దాతల కుటుంబాలకు సన్మానం.

ఓదెల,ప్రభాతవార్త అవయవ దాతలే నిజమైన హీరోలని పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. మరణానంతరం అవయవదానం చేసి ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపాలని పిలుపు నిచ్చారు. ఆదివారం ఓదెల మండల కేంద్రంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సదాశయ ఫౌండేషన్ 18వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దాతల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 11 అక్టోబర్ 2008 లో సింగరేణిలో కొంతమందితో సదాశయ ఫౌండేషన్ ప్రారంభమై అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. అంచలంచెలుగా ఎదిగి ఓదెల మండలం అవయవదానంలో రాష్ట్రంలో ముందంజలో ఉండటం గర్వకారణమని పేర్కొంటూ, ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పవిత్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేత్ర, అవయవదానానికి ముందుకు రావాలని కోరారు. సదాశయ ఫౌండేషన్ నిర్వహిస్తున్న నేత్రదాన,అవయధాన నా వంతు సహకారం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, డాక్టర్ అమర్‌నాథ్, డాక్టర్ సహబజ్ ఖాన్, ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి మెరుగు భీష్మాచారి, మండల అధ్యక్షుడు కొండ్ర వేణు, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, అల్లం సతీష్, క్యాతం వెంకన్న, మెరుగు సారంగం, ఫౌండేషన్ ప్రతినిధులు, మహిళా ప్రతినిధులు నేత్రదాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అబ్బాపూర్ లో బెల్ట్ షాపులకు బ్రేక్

మద్యం విక్రయాలు అక్టోబర్ 10 నుండి బంద్

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో కిరాణా షాపులు,బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు జరుగుతున్న క్రమంలో మహిళలు యువతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇటీవల జరిగిన పలు సంఘటనలు గ్రామపంచాయతీ పాలకవర్గం దృష్టికి గ్రామ మహిళలు,ప్రజలు తీసుకురాగా పంచాయతీ పాలకవర్గం ఇటీవల జరిగిన గ్రామసభలో ఈ మేరకు నిర్ణయం తీసుకొని గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా క్రయవిక్రయాలు జరిపిన పంచాయతీ పాలకవర్గం నియమ నిబంధనలు ఉల్లంఘించిన రూపాయలు ఐదువేలు జరిమానా విధిస్తూ తీర్మానం చేశారు.తీర్మానం కాపీని ఆదివారం పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జూలపల్లి ఎస్సై బుద్దే మల్లేష్ కు తీర్మానం ప్రతి అందించి చట్టపర చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు పబ్బాల శంకరయ్య,బొడిగె లక్ష్మణ్, షేరి నర్సింగం,నాయకులు అమరాజి రాజకుమార్,గాండ్ల రాజు,మారం నాగరాజు,పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి,కొమ్మ రాజేశం,టెక్కం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ సంబరాలకు సౌండ్ సిస్టం అందజేత....

సొంత ఖర్చులతో మహిళలకు అందించిన 9వ వార్డు సభ్యురాలు కవితరాజు

సుల్తానాబాద్/ఎలిగేడు, ప్రభాతవార్త.: బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలోని 9వ వార్డులో వార్డు సభ్యురాలు కవితరాజు తన సొంత ఖర్చులతో పలువురు మహిళలకు సౌండ్ సిస్టం, బాక్సులను అందజేశారు. మహిళలు పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. మహిళల ఐక్యతకు, ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. మహిళలంతా కలిసికట్టుగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. గ్రామంలో పండుగలను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవడం సంతోషకరమని, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మహిళలు సంతోషంగా బతుకమ్మ ఆడుకునేందుకు తన వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామంలో పండుగలు, సామాజిక కార్యక్రమాలను ఐకమత్యంతో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాలు ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో దుర్గామాత 17వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ మేరకు ఆదివారం ఉదయం మేళ తాళాలతో అమ్మవారిని తీసుకువచ్చి ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఆలయ అర్చకులు ఉద్దండ నవీన్ కుమార్ ప్రతిష్ఠించారు.అనంతరం అమ్మవారు బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా మాలదారులు,కంకణదారులు,భక్తులు అధిక సంఖ్యలో హాజరు కాగా పూజ అనంతరం తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల మహేష్,అందె శివ ప్రసాద్,కొండ రాంప్రసాద్,శంకర్ చారి,విద్యా సాగర్,వెంగళ శ్రీనివాస్,వైద్య నందికిషోర్,కొండ శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో ఘనంగా దుర్గా దేవి ఉత్సవాలు ప్రారంభం

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, వాసవి మాత ఆలయంలో ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన నవదుర్గ సమితి ఆధ్వర్యంలో దుర్గ మాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభంలో భాగంగా అమ్మవారి విగ్రహాన్ని నంది చౌరస్తా నుండి పాత బస్టాండ్ భరతమాత విగ్రహం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మాల స్వీకరించిన మాలదారులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో అమ్మవారి విగ్రహ దాతలుగా మొరపు జలపతిలక్ష్మి దంపతులు, పంచలోహ విగ్రహ దాతలుగా తోట రాజారంసరస్వతి దంపతులు నిలిచారు. మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా, అర్చకులు బాల్యపెల్లి సోమేశ్వర్ శర్మ



ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది భక్తులు కంకణధారణ చేసి అమ్మవారి మాల స్వీకరించారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత నియమనిష్టలతో జరిగే ఈ ఉత్సవాల్లో బుధవారం బోనాలు, గురువారం మహా అన్నదానం, శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించనున్నట్లు నవదుర్గ సేవాసమితి సభ్యులు

మెట్ పల్లి డివిజన్ లో ఘనంగా ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాలు

నవరాత్రి ఉత్సవాల్లో బంగారు లక్ష్మీదేవి అమ్మవారి ఊరేగింపు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి డివిజన్ తో పాటు పట్టణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంటపాలలో కొలువైన అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు జరిపారు. శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా యువకులు, మహిళలు భవాని మాల దీక్ష స్వీకరించారు పట్టణంలోని వాసవి గార్డెన్ లో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో బంగారు లక్ష్మీదేవి అమ్మవారి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మవారి విగ్రహాన్ని మంగళవాయిద్యాల నడుమ



ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం వాసవి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అమ్మవారి ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, వాసవి దేవాలయ కమిటీ అధ్యక్షులు చాడ సురేష్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్, సంఘం ప్రతినిధులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. దేవి నవరాత్రి

దుబాయ్‌లో ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌కు ఘన స్వాగతం

ఈటీసీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మల్లాపూర్, ప్రభాతవార్త:

కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌కు దుబాయ్‌లో ఆదివారం ఘన స్వాగతం లభించింది. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డితో కలిసి ఆయన ఈటీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గానికి చెందిన ఎంఎల్‌జీ కంపెనీ వ్యవస్థాపకుడు గోనె మురళి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సంజయ్‌కు సాదర స్వాగతం పలికారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను విదేశాల్లోనూ ప్రవాస తెలంగాణ ప్రజలు ఘనంగా నిర్వహించడం విశేషం. పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆటలతో వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ప్రవాస తెలంగాణ ప్రజల్లో పండుగ సందడిని నింపింది.దుబాయ్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే డా. సంజయ్‌ను



జగిత్యాల జిల్లా, కోరుట్ల నియోజకవర్గానికి చెందిన పలువురు గల్ఫ్ కార్మికులు, పార్టీ నాయకులు, అభిమానులు, విభాగాల బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మల్లాపూర్‌కు చెందిన జర్నలిస్టు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కనుక సంజీవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

మంటపాల్లో కొలువైన దుర్గామాత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ఇబ్రాహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంటపాలలో కొలువైన అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు జరిపారు. శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా యువకులు, మహిళలు భవాని మాల దీక్ష స్వీకరించారు ఇబ్రహీంపట్నంలో దుర్గా దేవి సేవా సమితి, మున్నూరుక కాపు యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మవారి విగ్రహాన్ని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం మంటపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అమ్మవారి ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ రమేష్, విడిసి అధ్యక్షులు శంకర్,



దుర్గాదేవి సేవా సమితి అధ్యక్షులు గూడ రాజారెడ్డి, ఉపాధ్యక్షులు అలిశెట్టి రాజారెడ్డి, మున్నూరుకాపు యూత్ అధ్యక్షులు సుంకేం భూమేష్, ఉపాధ్యక్షులు జంగిలి నిఖిల్ దుర్గాదేవి సేవా సమితి సభ్యులు, మున్నూరుకాపు సంగ ప్రతినిధులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని ఖాదర్ గూడెం గ్రామంలో ఆదివారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ కనవేని అక్షయ శ్రీనివాస్ ను ఎన్నికల్లో గెలిపిస్తే వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కనవేణి కొమురయ్య జ్ఞాపకార్థం వాటర్ ప్లాంటును గ్రామంలో నిర్మించడం జరిగిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ అక్షయ శ్రీనివాస్ ను వాటర్ ప్లాంట్ నిర్మించడం పట్ల ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో



మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి, బుర్ర శ్రీధర్ గౌడ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజాలింగం, అంకుష్, మండల నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త





లింక్ రోడ్డు మంజూరు కోసం ప్రభుత్వ విప్ కు వినతి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని కోనరావుపేట,కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామాల మధ్య లింక్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ మారు గంగారెడ్డి,ఉప సర్పంచ్ జక్కని పరందాం లు ఆదివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను సిరికొండ గ్రామంలో కలిసి వినతిపత్రం అందచేశారు.ఈసందర్భంగా వేములవాడ శాసన సభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు ఆదేశాల మేరకు కలువగా.. సిరికొండ నుండి కోనరావుపేట వరకు లింక్ రోడ్డు మంజూరు చేస్తున్నట్లు విప్ ఆది శ్రీనివాస్ ప్రకటించినట్లు సర్పంచ్ తెలిపారు.కాగా తొందరలోనే పనులు ప్రారంభం అవుతాయని అన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు అనిరెడ్డి ఆనంద్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ ఏర్పాటు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త



మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో రెండు పడక గదుల ఇళ్ల కాలనీలో సుమారు 5సంవత్సరాల నుండి విద్యుత్ లైన్ లేకపోగా..ఆదివారం విద్యుత్ లైన్ ల ఏర్పాటు పనులు పూర్తి అయినట్లు సర్పంచ్ చిట్యాల రాజారామ్ తెలిపారు.కాగా ఇట్టి విద్యుత్ లైన్ పనులు జరగడానికి సహకారం అందించిన విద్యుత్ శాఖ జిల్లా ఎస్.ఈ సుదర్శనం,ఏ.డి.ఈ రవి,ఏ.ఈ రమేష్,విద్యుత్ సిబ్బందికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలియచేసారు.అలాగే రెండు పడక గదుల కాలనీలో వీధి దీపాలు సైతం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కసాడి తిరుపతి,లైన్ మెన్ లక్ష్మణ్,విడిసి అధ్యక్షులు గాండ్ల సంపత్,నాయకులు నామిడి భూమేష్,దాత్రిక లక్ష్మీనారాయణ,గుండవేని రాజ,తదితరులు పాల్గొన్నారు



ఘనంగా పాస్టర్స్ డే వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోనీ ఇమ్మానుయేలు ప్రార్థన మందిరంలో ఆదివారం ఘనంగా పాస్టర్స్ డే వేడుకలు నిర్వహించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పాస్టర్ బలిపీఠం గారి దంపతులను ఘనంగా సన్మానించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పాస్టర్ బలిపీఠం, ఏలేటి చిన్నారెడ్డి, బంటు ఏలియా, బొల్లం ఇసాక్, గడసంద షడ్రక్ సంఘ సభ్యులు పాల్గొన్నారు



ఇబ్రహీంపట్నంలో వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త

:ఇబ్రహీంపట్నం మండలం లో ఘనంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభం అయ్యాయి. దసరా నవ రాత్రుల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు ఒక్కొక్క రోజు ఒక్కో వాహనంపై

మండుతున్న ఎండలు..మాడుతున్న పంటలు!

విద్యుత్ కోతలు..నీటి ఎద్దడి..అన్నదాతకు కష్టాలే కష్టాలు
అధికారుల నిరక్ష ్యంతో ఆందోళనలో రైతులు.
.పంటలను కాపాడుకునేందుకు పడరాని పాట్లు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండుతున్న ఎండలు..అడుగంటుతున్న నీటి వనరులు..అస్తవ్యస్తంగా మారుతున్న విద్యుత్ సరఫరా..వెరసి అన్నదాతకు కష్టాలు తప్పడం లేదు.ఇల్లంతకుంట మండలంలోవర్షాభావ పరిస్థితులు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.ఒకవైపు ఎండ తీవ్రత పెరుగుతుండగా,మరోవైపు పంటలకు సరిపడా నీరు అందకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడుతున్నారు.ఇప్పటికే పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు...పొట్ట దశలో వరి.. రైతుల్లో గుబులు..ప్రస్తుతం వరి పంట కీలకమైన పొట్ట దశలో ఉండటంతో ఈ సమయంలో నీరు,విద్యుత్ అందుబాటులో ఉండటం అత్యంత అవసరం.అయితే వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడం,ఎండలు మండిపోతుండటంతో భూముల్లో తేమ తగ్గుతోంది.పంటలు ఎండుముఖం పడుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.పంట చేతికందే సమయంలో ప్రతికూల పరిస్థితులు ఎదురవుతుండటంతో పెట్టిన పెట్టుబడులు తిరిగి వస్తాయో లేదోనని దిగులు చెందుతున్నారు...విద్యుత్ సరఫరాలో అంతరాయాలు..వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రైతులకు మరిన్ని ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి.పంటలకు నీరు పెట్టాల్సిన సమయంలో విద్యుత్ సక్రమంగా అందకపోవడంతో పొలాలకు నీరు అందించలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు.త్రీ ఫేజ్ విద్యుత్‌ను నిర్ణీత సమయంలో నిరంతరాయంగా సరఫరా చేయాలని కోరుతున్నారు.విద్యుత్ సరఫరా సక్రమంగా ఉంటేనే బోర్లు,బావుల ద్వారా పంటలకు నీరు అందించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు...అడుగంటుతున్న నీటి వనరులు..వర్షాలు లేక భూగర్భ జలమట్టాలు తగ్గిపోతుండటంతో బోర్లలో నీటి లభ్యత కూడా



ప్రశ్నార్థకంగా మారుతోంది.కొన్ని ప్రాంతాల్లో నీటి కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు.పంటలను కాపాడుకునేందుకు అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోంది.సాగునీటి వనరులు అందుబాటులో లేకపోవడం,విద్యుత్ సమస్యలు తోడవడంతో రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది...పట్టించుకోని అధికారులు..రైతుల్లో ఆగ్రహం..క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించి రైతులకు అవసరమైన సహకారం అందించాల్సిన అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.వాతావరణ పరిస్థితులు,నీటి లభ్యత,విద్యుత్ సరఫరాపై సమన్వయంతో చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.పంటలు దెబ్బతిన్న తర్వాత స్పందించడం కంటే ముందుగానే సమస్యలను గుర్తించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు...ఆదుకోవాలని అన్నదాతల వేడుకోలు..మండలంలోని రైతుల ఇబ్బందులను అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.వ్యవసాయానికి అవసరమైన త్రీ ఫేజ్ విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేయడంతోపాటు సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన సూచనలు,సహాయక చర్యలు అందించాలని కోరుతున్నారు.అన్నదాత కష్టాలను గుర్తించి అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా?ఎండల తీవ్రతకు తోడు విద్యుత్,నీటి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న రైతులను ఆదుకుంటారా? అనేది వేచి చూడాల్సిందే.

జేఎన్టీయూ కళాశాల సమస్యలను పరిష్కరించండి

సీఎం రేవంత్ రెడ్డికి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ విజ్ఞప్తి
402 కోట్ల శాశ్వత క్యాంపస్ పనులు వెంటనే చేపట్టాలిసిరిసిల్ల జేఎన్టీయూ
విద్యార్థుల భవిష్యత్తుపై రేవంత్‌కు కేటీఆర్ లేఖ

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.2021లో రూ.402 కోట్ల పరిపాలనా అనుమతులతో మంజూరైన జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణం ఇప్పటికీ పెండింగ్‌లో ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మంధేపల్లి గ్రామంలో 20 ఎకరాల భూమిని కేటాయించినప్పటికీ, నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో కళాశాల ప్రస్తుతం అగ్రహారంలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తాత్కాలికంగా కొనసాగుతోందని తెలిపారు.కళాశాలను ప్రస్తుత ప్రాంగణం నుంచి మరో ప్రైవేటు భవనానికి తరలించే ప్రతిపాదనలు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలు నిరుపయోగం కాకుండా చూడాలని సూచించారు.ఈ నేపథ్యంలో మండేపల్లి లో కేటాయించిన స్థలంలో శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేయాలని, కొత్త క్యాంపస్ పూర్తయ్యే వరకు కళాశాలను ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగించేందుకు అనుమతించాలని కేటీఆర్ కోరారు. తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగే వరకు కళాశాల ప్రస్తుత ప్రాంగణాన్ని ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేయకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడంలో ఈ కళాశాల కీలకమని కేటీఆర్ పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.

సిరిసిల్ల పద్మశాలి సంఘంలో ముసలం?

కొత్త సంఘం ప్రచారంపై భగ్గుమన్న పాత వర్గం
ఆ కార్యక్రమాలతో మాకేం సంబంధం లేదు అధ్యక్షుడు దూడం శంకర్
పేరు దుర్వినియోగం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త :

నేతన్నల ఖిల్లా సిరిసిల్లలోని ప్రముఖ సామాజిక వర్గమైన పద్మశాలి సంఘంలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. పట్టణంలో 'పట్టణ పద్మశాలి సంఘం' పేరిట తెరపైకి వచ్చిన కొత్త ప్రచారం తీవ్ర దుమారం రేపుతోంది. కొందరు వ్యక్తులు తమ స్వప్రయోజనాల కోసం సంఘం పేరుతో సమాంతర కార్యకలాపాలు సాగిస్తున్నారని, వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్ తెగేసి చెప్పారు.స్థానికంగా నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన ప్రత్యర్థి వర్గ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "సిరిసిల్ల పద్మశాలి సంఘం సుదీర్ఘ కాలంగా 18 అనుబంధ సంఘాలతో కలిసి కుల బాంధవుల సంక్షేమానికి పాటుపడుతోంది. అలాంటి గుర్తింపు పొందిన వ్యవస్థ ఉండగా, ఇటీవల కొందరు వ్యక్తులు సంఘం పేరును ఆసరాగా చేసుకుని సొంత అజెండాతో



కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీని వెనుక కులంలో చీలిక తెచ్చే కుట్ర దాగి ఉంది" అని ఆరోపించారు.రాజకీయ నాయకులు, కుల బాంధవులు, పట్టణ ప్రజలు ఈ సరికొత్త ప్రచారాలను నమ్మి మోసపోవద్దని, ఎలాంటి అపోహలకు తావివ్వవద్దని ఆయన హెచ్చరించారు. సంఘం పేరును దుర్వినియోగం చేసే వారి పట్ల స్పష్టతతో ఉండాలని పిలుపునిచ్చారు.ఈ అంతర్గత పోరు పట్టణ సామాజిక, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సమావేశంలో ఉపాధ్యక్షులు గాజుల బాలయ్య, మోర రవి, కోశాధికారి ఏళ్లే శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కోడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేపాక రజక సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని రేపాక గ్రామ రజక సంఘం అధ్యక్షుడిగా రాచకొండ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం గ్రామ రజకులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా అనంతగిరి లక్షి ్మరాజం,తడ్కపెల్లి పోచయ్య, కోశాధికారిగా రాచకొండ రమేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రజకుల ఐక్యతకు కృషి చేస్తానని,సంఘం అభివృద్ధికి పాటుపడుతూ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ సమావేశంలో గ్రామ రజకులు



పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

శ్రావణి బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన ఎస్సై జ్యోతి



ముస్తాబాద్ ప్రభాత వార్త:

మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని ప్రతి రంగంలో కూడా మగవారికి పోటీగా ముందుండాలని మగవారి సంపాదన తో పాటు ఆడవారి సంపాదన కూడా తోడుంటే ఆర్థికముగా బలపడతారని వారిపిల్లల భవిష్యత్తు కూడా బాగుంటుందని ఎస్సై జ్యోతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రావణి బ్యూటీ పార్లర్ ఎస్సై జ్యోతి ప్రారంభించారు.పురాతన కాలంలోలాగా ఆడవారు ఇంట్లో కూర్చోకుండా ఏదో ఒక పని కుట్టుమిషన్, మగ్గం వర్క్,సారీ ప్రింటింగ్, ఇలాంటివన్నీ కష్టపడి ఏదో ఒక రంగాన్ని ఎంచుకొని సొసైటీలో మీకంటూ ఒక గుర్తింపు తీసుకో వాలన్నారు.శ్రావణి బ్యూటీ పార్లర్ యజమాని కూర శ్రావణి సంతోష్ లాగా ప్రతి ఒక్కరు ఏదో ఒక రంగాన్ని ఎంచుకొని అందులో గుర్తింపు పొంది మన సత్తా ఏమిటో నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాలు మహిళలు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవిర్భావ దశాబ్ద వేడుకలు



34వ వార్డులో ఘనంగా పాలాభిషేకాలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవిర్భావ దశాబ్ద ఉత్సవాల వేళ సిరిసిల్ల పట్టణంలో సంబరాలు అంబరాన్ని తాకాయి. మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో 34వ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున, ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు, స్థానిక ప్రజలు కలిసి తెలంగాణ ఉద్యమ రథసారథి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకాలు నిర్వహించారు. జిల్లా ఏర్పాటుతో సిరిసిల్ల ప్రాంతం అసాధారణ అభివృద్ధిని సాధించిందని, ఈ సందర్భంగా నాయకులకు తమ కృతజ్ఞతను, అభిమానాన్ని చాటుకుంటున్నామని వారు తెలిపారు. దశాబ్ద కాలంలో సాధించిన ప్రగతిని స్మరించుకుంటూ వార్డు ప్రజలు ఈ ఉత్సవాలను పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.

తంగలపల్లిలో రాజన్న సిరిసిల్ల జిల్లా దశాబ్ది వేడుకలు.



. కేసీఆర్,కేటీఆర్ చిత్రపటాలకు బిఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..రాజన్న సిరిసిల్ల జిల్లా దశాబ్ది వేడుకలను బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న ఆధ్వర్యంలో తంగళ్లపల్లి మండల కేంద్రంలోని తాడూరు చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్,కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జయహో కేసీఆర్,జయహో కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు.సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.కేటీఆర్ నేతృత్వంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ లు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

ఒమాన్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆన్‌లైన్ విద్యా కార్యక్రమాలపై అవగాహన

ఉద్యోగుల ఫీజు చెల్లించడానికి, వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయడానికి ముందుకొస్తున్న సంస్థలు

రాయికల్ ప్రభాతవార్త:

గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలుగు వారికి ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రారంభించిన ఆన్‌లైన్ విద్యా కార్యక్రమాలపై ఒమన్ లో తెలుగు వారు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామాజిక కార్యకర్త బొక్కెన గంగస్వామి అధ్యక్షత వహించగా, అతిథులుగా గోల్డెన్ ప్యూరిటీ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి షేక్ మదర్, సామాజిక కార్యకర్తలు చిట్టుమల దీపక్, మైదమ్ రామకృష్ణ పాల్గొన్నారు. ప్రత్యేక అతిథులుగా బానోత్ రవి, గుర్రపు మహేందర్, అజిగి శేఖర్, ముంజ మహేష్, షేక్ ఫరూక్, మొహమ్మద్ జమీల్, మొహమ్మద్ సద్దాం, హెచ్ గంగాధర్, మొహమ్మద్ సాజిత్, గూడపాటి మనోజ్ కుమార్ , మైదమ్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంగస్వామి మాట్లాడుతూ, విద్య మనిషికి జ్ఞానాన్ని అందిస్తుందని, జ్ఞానం బానిసత్వం నుంచి విముక్తిని ప్రసాదిస్తుందని పేర్కొన్నారు. గల్ఫ్‌లోని తెలుగు వారికి ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించిన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డా. ఎల్. విజయకృష్ణ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సౌదీ అరేబియా నుంచి సమన్వయం చేసిన సమాజ సేవకులు శ్రీనివాస్ మచ్చ, మహేష్ కేపీ, మన గల్ఫ్ ఛానల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వేణు పెరుమాళ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గోల్డెన్ ప్యూరిటీ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి షేక్ మదర్ మాట్లాడుతూ, తన కంపెనీలో పనిచేస్తూ



ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే ఉద్యోగులకు మొదటి సంవత్సరం ఫీజును తానే చెల్లిస్తానని, పరీక్షల సమయంలో వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేస్తానని ప్రకటించారు. సామాజిక కార్యకర్తలు దీపక్, రామకృష్ణ కూడా ఒక్కొక్క విద్యార్థికి మొదటి సంవత్సరం ఫీజును చెల్లించేందుకు ముందుకొచ్చారు. ఇతర అతిథులు సైతం తమకు తెలిసినవారికి, మిత్రులకు, బంధువులకు మరియు ఇతర గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న తెలుగు వారికి డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అందిస్తున్న కోర్సులపై విస్తృతంగా ప్రచారం చేస్తామని, మరిన్ని అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు..గల్ఫ్‌లో నివసిస్తున్న తెలుగు వారికి విజ్ఞప్తి: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అందిస్తున్న ఆన్‌లైన్ విద్యా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని, తమ ఉన్నత విద్యా కలలను సాకారం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. అర్హతలు, అందుబాటులో ఉన్న కోర్సులు, దరఖాస్తు విధానం మరియు చివరి తేదీ వివరాలను యూనివర్సిటీ లో పొందొచ్చని లేదా 04023680333/555/+91 90320 76267/+966 54 150 7276/+968 9345 8337 లో సంప్రదించాలని కోరుతూ ఈ అవకాశాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

భక్తిపారవశ్యం..కన్నులపండువగా దుర్గామాత శోభాయాత్రలు

పోరండ్లలో ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పలు గ్రామాల్లో దుర్గాదేవి శోభాయాత్రలను భక్తిశ్రద్ధలతో నిర్వహించగా,మంగళహారతులు,ప్రత్యేక పూజల నడుమ అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువుదీర్చి వేదమంత్రోచ్చారణలు, సాంప్రదాయ పూజా కార్యక్రమాల మధ్య ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోరండ్ల గ్రామంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు కన్నులపండువగా సాగగా,పొగళ్ల మధు షెడ్డు వద్ద నుంచి అమ్మవారిని గ్రామస్తులు ఘనంగా ఎదుర్కొని ఊరేగింపుగా సంఘ భవనానికి తీసుకువచ్చి ప్రతిష్ఠించారు.నాగిరెడ్డి గంగారెడ్డిశ్వేత,శివప్రసాద్ రెడ్డి,ప్రజ్ఞ రెడ్డి, రియాన్సికరెడ్డి కుటుంబ సభ్యులు విగ్రహ దాతలుగా



వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క హరీష్ తో పాటు గ్రామ పెద్దలు పడిగేలా గంగారెడ్డి,బేతి రాజిరెడ్డి,లక్కడి రంజిత్, బేతి మహిపాల్,వంగ మధుకర్,పొగళ్ల మధు రెడ్డి,మేడపట్ల శేఖర్,మాదాసు శేఖర్,గూడ లింగారెడ్డి,బోడుగం బాపు రెడ్డి,వివిధ వర్గాలకు చెందిన యూత్ సభ్యులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

పీఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు!

హాజరైన ఎంఈఓ పిల్లలకు కోలల పంపిణీ తో ఆనందాల సంబరాలు.

.బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. పీఎం శ్రీ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన అతిపెద్ద పండుగ బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సిరూప నాగభూషణం గారు హాజరయ్యారు. ఎంఈఓ చేతుల మీదుగా విద్యార్థులు బతుకమ్మ పండుగ ఆటలు ఆడుకోవడానికి వీలుగా 62 మంది బాలికలకు 62 జతల కోలలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే బతుకమ్మ పండుగలో ఉత్సాహంగా, చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు మెమెంటోలు బహుమతిగా ఇచ్చి అభినందనలు తెలిపారు.విద్యార్థులందరూ ఈ బతుకమ్మ పండుగలో ఎంతో ఉత్సాహంగా, సంతోషంగా పాల్గొని పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అనంతరం విద్యార్థులకు వివిధ రకాల



సత్తి పిండిని, స్వీట్లను పంచడం జరిగింది. రాబోయే దసరా సెలవుల నిమిత్తం విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల నుండి హోంవర్క్‌ను కూడా అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో గౌరవనీయులు మండల విద్యాధికారి సిరూప నాగభూషణం, జెడ్పీహెచ్ఎస్ బీర్పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ సముద్రాల శీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, ధరణి మంజుల (పీడీ), మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బాణవత్ స్వరూప, కందుకూరి లలిత, గంధం ప్రియ, షేక్ రజియా, ఐసీటీ శ్రీకాంత్, గంగిపల్లి మోనిక, వంట సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో శైలపుత్రి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:

విద్యానగర్‌లోని జయ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ జయ దుర్గ అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మృదులా రెడ్డి, డాక్టర్ జయంతి, డాక్టర్ రామేశ్వరి, డాక్టర్ వొడ్నాల రజిత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం జయ దుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది.జయదుర్గా



సేవా సమితి నిర్వాహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, దాసరి దామోదర్, నలువాల శ్రీకాంత్, బిట్టు, గాదె కార్తీక్, అలిశెట్టి కిషన్, సింగారావు, నడిపి గంగారాం, తిరుపురం రాంచందర్, ద్యావనపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



రఘువర్మ సాహిత్య సేవలు చిరస్మరణీయం

కళాశ్రీ అధినేత గుండేటి రాజు

.జగిత్యాల టౌన్,ప్రభాతర్త



వెట్టి..జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కవి, అనువాద రచయిత డా. తుమ్మనపెల్లి రఘువర్మ సాహిత్య సేవలు చిరస్మరణీయం అని కళాశ్రీ అధినేత గుండేటి రాజు పేర్కొన్నారు. ఇంగ్లీష్ అనువాద రచయితగా, పలు గ్రంధాలను పలు భాషలలోఅనువాదం చేసి ప్రముఖుల మన్ననలు పొందారు. ఆదివారం కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సమావేశంలో రఘువర్మ చిత్ర పటానికి పూల మాల వేసి, రెండు నిమిషాలు మౌనం వహించి ఘనంగానివాళులు అర్పించారు.పలువురు కవులు ఆయన జ్ఞాపకాల కవితాంజలి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కె.వి.నరేందర్, సి.హెచ్ వి , ప్రభాకర్ రావు, మద్దెల సరోజన, అయిత అనిత, లక్కారాజు శ్రీలక్ష్మీ , కటుకం కవిత, ములస్థం లావణ్య, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్ , సవిత కంకటి, సంతానం వెలిబుచ్చారు.

నిరాదరిస్తే ఉద్యోగం ఊడుతుంది

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

జిల్లా లోని జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల డివిజన్ల మండలాలకు చెంది ఇతర జిల్లాల్లో కారుణ్య నియామక పథకం కింద ఉద్యోగాలు పొంది వృద్ధ తల్లి దండ్రులను నిరాధరణకు గురి చెస్తున్నారానే ఫిర్యాదులపై ఆదివారం ఉద్యోగులకు సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ లో వృద్ధుల చట్టం శిక్షలను, కారుణ్య నియామక పథకాల రూల్స్ వివరించి, ఆ రూల్స్ ను అతిక్రమిస్తే ఉద్యోగ నియామక అధికారి అయిన కలెక్టర్ సంబందించిన ఉద్యోగుల ను ఉద్యోగాల నుంచి సస్పెండ్ మరియు ఉద్యోగం నుంచి డిస్మిస్ చేసే వీలుందని హెచ్చరిస్తూ కౌన్సిలింగ్ చేయడంతో వారు స్పందించి తమ తల్లి దండ్రుల పోషణ సంరక్షణ భాద్యత మాదేనని, మాపై అధికారులకు ఫిర్యాదు చేయవద్దని కోరుతూ అఫిడవిట్లు సమర్పించి వారి తల్లి దండ్రులను వెంట తీసుకెళ్లారు.ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాతం, కాన్సిలియేషన్ అధికారులు పి. హన్మంత్ రెడ్డి, వి. ప్రకాష్ రావు, ప్రతినిధులు ఎం. డి. యాకూబ్,పబ్బా శివానందం,,వొజ్జల బుచ్చి రెడ్డి,కండ్ల గంగాదర్,కరుణ,తదితరులు పాల్గొన్నారు.

నేడు రైతు వేదికల్లో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్

రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం, ఈనెల 12 ఉదయం 11:30 గంటలకు రాష్ట్ర రైతాంగాన్ని ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించనున్నారని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కలిగిన అన్ని రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ప్రస్తుత పంటలను కాపాడుకునేందుకు చేపట్టాల్సిన చర్యలు, రాబోయే యాసంగి సీజన్లో పంటల సాగు ప్రణాళిక, ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వర్షాభావ పరిస్థితులు మరియు తీవ్ర కరువును ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై రైతులకు మార్గదర్శనం చేయనున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించడంతో పాటు, వారి అభిప్రాయాలను కూడా సేకరించనున్నారు.కావున, జగిత్యాల జిల్లాలోని విసి సౌకర్యం కలిగిన అన్ని రైతు వేదికల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరై పాల్గొనాలని కోరారు.అలాగే, స్థానిక ప్రజాప్రతినిధులు, గౌరవ శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మంత్రులు తదితర ప్రజాప్రతినిధులకు ఈ కార్యక్రమం గురించి ముందస్తుగా సమాచారం అందించి, రైతుల భాగస్వామ్యాన్ని పెంపొందించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

చిన్నారి రిషికి అండగా,న్యాయసేవల మానవీయ కోణం

శిశుగృహంలో కంటి సమస్య గుర్తింపు
.ప్రత్యేక చొరవతో విజయవంతమైనశస్త్రచికిత్స
డీఎల్ఎస్ఏ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ ప్రత్యేక చొర .. బాలల ఆరోగ్యం, హక్కులు, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ
.కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

. మాటలు రాని పసిపాప బాధను గుర్తించి,ఆ చిన్నారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవడం మానవీయతకు నిదర్శనం.శిశుగృహంలో నిరంతరం ఏడుస్తున్న ఆరు నెలల చిన్నారి రిషి కంటి సమస్యను గుర్తించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీ యశ్వంత్ సింగ్ వైద్య పరీక్షల నుంచి శస్త్రచికిత్స వరకు నిరంతరం పర్యవేక్షి స్తూ చిన్నారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టారు. హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిలో రిషికి కుడి కంటికి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని ఊయలలో వదిలివేయబడిన మగ శిశువు రిషిని సెప్టెంబర్ 2, 2026న ప్రత్యేక దత్తత కేంద్రం ఆధ్వర్యంలోని శిశుగృహం సంరక్షణలోకి తీసుకున్నారు. సెప్టెంబర్ 18న శిశుగృహం, బాలసదన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన యశ్వంత్ సింగ్ సుమారు మూడు గంటలపాటు అక్కడి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా రిషి చాలాసేపటి నుంచి ఏడుస్తుండటాన్ని గమనించి,అందుకు గల కారణాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారి తరచూ ఏడుస్తున్నాడని, కంటికి సంబంధించిన సమస్య ఉన్నట్లు ప్రాథమికంగా వైద్యులు తెలిపారని సిబ్బంది వివరించారు. దీంతో సమస్యను నిరక్ష్యం చేయకుండా తక్షణమే మెరుగైన వైద్య పరీక్షలు చేయించాలని ఆయన సూచించారు. మేరకు సెప్టెంబర్ 21న కరీంనగర్‌లోని వైద్య నిపుణుల వద్ద రిషికి పరీక్షలు నిర్వహించారు. మరిన్ని పరీక్షలు అవసరమని వైద్యులు సూచించడంతో సెప్టెంబర్ 30న తదుపరి వైద్య పరీక్షలు చేయించారు. ఈ పరీక్షల్లో రెండు కళ్లకు సంబంధించిన తీవ్రమైన సమస్య ఉన్నట్లు గుర్తించడంతో ప్రత్యేక వైద్య నిపుణుల సలహా తీసుకోవాలని, హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. రిషికి మెరుగైన వైద్యం అందించేందుకు జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి,జిల్లా బాలల పరిరక్షణ అధికారి పర్వీన్,శిశుగృహం మేనేజర్ అపూర్వతో సమన్వయం చేసుకుంటూ యశ్వంత్ సింగ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.అక్టోబర్ 3న చిన్నారిని హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లారు.అక్టోబర్ 5న గ్లూకోమాతో పాటు ఇతర కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన 2డీ ఎకో పరీక్షను రైన్‌బో ఆసుపత్రిలో చేయించారు. వైద్యుల సూచన మేరకు ముందుగా కుడి కంటికి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. అక్టోబర్ 7న ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిలో రిషికి కుడి కంటికి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. అక్టోబర్ 8న శస్త్రచికిత్స అనంతర వైద్య సమీక్ష పూర్తయ్యాక



చిన్నారిని తిరిగి కరీంనగర్‌లోని శిశుగృహానికి తీసుకువచ్చారు. వారం రోజుల అనంతరం మరోసారి వైద్య సమీక్ష నిర్వహించనుండగా, ఎడమ కంటికి తదుపరి చికిత్స పై వైద్యుల సలహా మేరకు నిర్ణయం తీసుకోనున్నారు. ఇతర పిల్లల ఆరోగ్యంపైనా ప్రత్యేక దృష్టిరిషి చికిత్సకే పరిమితం కాకుండా శిశుగృహం, బాలసదన్‌లోని ఇతర పిల్లల ఆరోగ్య పరిస్థితులపైనా యశ్వంత్ సింగ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పిల్లలకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించడం, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను గుర్తించడం,సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని తగిన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవడంపై శ్రద్ధ చూపుతున్నారు.జిల్లాలో వైరల్ జ్వరాలు వ్యాపిస్తున్న నేపథ్యంలో పిల్లల ఆరోగ్య పరిస్థితిపై సిబ్బంది నుంచి రోజువారీ సమాచారం తెలుసుకుంటున్నారు. ఏదైనా సమస్య గుర్తించినప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేలా చొరవ చూపుతున్నారు.న్యాయసేవలకు మానవీయ కోణంన్యాయసేవల పరిధి కేవలం న్యాయ సహాయం అందించడానికే పరిమితం కాదు. సమాజంలో రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లల హక్కులు, ఆరోగ్యం, భద్రత, సంక్షేమం పరిరక్షణలోనూ న్యాయసేవా వ్యవస్థ కీలక పాత్ర పోషించగలదు. రిషి చికిత్సకు తీసుకున్న చొరవ, ఇతర పిల్లల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ బాలల సంక్షేమం పట్ల బాధ్యతాయుతమైన దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. సంస్థల్లోని ప్రతి చిన్నారి అవసరాన్ని గుర్తించి, తగిన సహాయం అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేయడం ద్వారా న్యాయసేవా వ్యవస్థ సమాజంలోని బలహీన వర్గాలకు మరింత చేరువ కావచ్చు. కుటుంబ ఆదరణకు దూరమైన పిల్లలకు కేవలం సంరక్షణ మాత్రమే కాకుండా ప్రేమ, భరోసా, గౌరవం, ఆరోగ్యకరమైన వాతావరణం కూడా అవసరం. వారి అవసరాలను గుర్తించి, ఆప్యాయతతో స్పందించి, మెరుగైన భవిష్యత్తుకు బాటలు వేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్నారి రిషి ఆరోగ్య సమస్యను గుర్తించి, మెరుగైన వైద్యం అందేలా తీసుకున్న చర్యలు బాలల పట్ల మానవీయ దృక్పథానికి, బాధ్యతాయుతమైన ప్రజాసేవకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

అవగాహనే ఆయుధం.. ముందస్తు గుర్తింపుతో రక్షణ,

క్యాన్సర్‌పై చైతన్యానికి ప్రతిమ అడుగులు మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా
రొమ్ము క్యాన్సర్‌పై వాకథాన్

రొమ్ము క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు మహిళల ఆరోగ్య పరిరక్షణ, వ్యాధిని ముందస్తుగా గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రతిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఆదివారం వాకథాన్ నిర్వహించారు. ఆసుపత్రి జనరల్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం కరీంనగర్‌లోని ఐఎంఏ బిల్డింగ్ నుంచి ప్రారంభమై ప్రతిమ మల్టీప్లెక్స్, భగత్‌నగర్ సర్కిల్ మీదుగా అంబేద్కర్ స్టేడియం వరకు కొనసాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ డాక్టర్ అశ్విన్ థానే వాకడే హాజరయ్యారు. రొమ్ము క్యాన్సర్ లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించడం, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ అరుణ్ కఠారే, డాక్టర్ గీతారెడ్డి మాట్లాడుతూ.. రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే సకాలంలో చికిత్స అందించి మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వైద్యుల సూచనల మేరకు అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రొమ్ములో గడ్డలు, ఆకృతిలో మార్పులు లేదా ఇతర అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే నిరక్ష్యం చేయకుండా వెంటనే



వైద్యులను సంప్రదించాలని తెలిపారు. క్యాన్సర్‌పై ఉన్న అపోహలను తొలగించి ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహించిన ఈ వాకథాన్ ద్వారా రొమ్ము క్యాన్సర్ ముందస్తు గుర్తింపు, వైద్య పరీక్షల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రతిమ ఆసుపత్రి డీన్ డాక్టర్ జాన్ ఇజ్రాయిల్, రిజిస్ట్రార్ (అడ్మిన్) ప్రసాద్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.ఎన్. ప్రసాద్, ఓఎస్డీ డాక్టర్ టి.కె.కె. నాయుడు, జనరల్ సర్జరీ విభాగం వైద్యులు డాక్టర్ అరుణ్ కఠారే, డాక్టర్ గీతారెడ్డి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐకి తీరని లోటు మల్లేశం మృతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపెల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు శ్రావణపెల్లి మల్లేశం శనివారం రాత్రి కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గుండెపోటుతో మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామంలో నిర్వహించారు.మల్లేశం సుదీర్ఘకాలం సిపిఐ ఇల్లంతకుంట మండల కార్యదర్శిగా,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా,జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా,హమాలీ సంఘం జిల్లా నాయకుడిగా సేవలందించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్‌తో పాటు పార్టీ నాయకులు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు.దళిత,పీడిత వర్గాల అభివృద్ధి కోసం,కార్మికుల హక్కుల సాధన కోసం మల్లేశం నిస్వార్థంగా పోరాడిన ఆదర్శ కమ్యూనిస్టు అని



కొనియాడారు.ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,కడారి రాములు,మీసం లక్ష్మణ్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు బోడ లక్ష్మారెడ్డి,మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతిరెడ్డి,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

మహాశక్తి' ఆలయంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

.తొలిరోజు బాలా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారి దర్శనం
.ధ్వజారోహణ మహోత్సవంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి
.కరీంనగర్ ప్రభాతవార్త :



కరీంనగర్ శ్రీ మహాశక్తి ఆలయంలో విజయ దశమి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఆరంభమయ్యాయి. ఆలయాన్ని పూలతో సుందరంగా ముస్తాబు చేశారు. నవరాత్రుల తొలిరోజున అమ్మవారిని శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి (శైలపుత్రి) రూపంలో సూర్యప్రభ అలకంరణ చేశారు. బాలా త్రిపుర సుందరీ దేవి అవతారం శక్తి, జ్ఞానం, ధైర్యం, నిర్మలత్వానికి ప్రతీక. శరన్నవరాత్రుల ఆరంభంలో ఈ బాలరూపాన్ని ఆరాధించడం ద్వారా దైవభక్తితోపాటు మంచి విలువలను జీవితంలో ఆచరించాలనేది సందేశం. బాలా త్రిపుర సుందరీ దేవి ఆరాధన మనిషిలోని నిర్మలత్వాన్ని మేల్కొలిపి, జ్ఞానమార్గంలో నడిపిస్తుందని భక్తుల విశ్వాసం. దుర్గమ్మ అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమివ్వడం భక్తులకు కనువిందు చేసింది. తొలిరోజు వేలాది భక్తులతో శ్రీ మహాశక్తి దేవాలయం కిటకిటలాడింది. ఉదయం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయాన్ని దర్శించుకున్న వేలాది మంది భక్తులు, భవానీ దీక్షాపరులకు ఆలయ నిర్వాహకులు మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం అందించారు. నవరాత్రులు ముగిసే వరకు భోజనం, అల్పాహారం అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు ప్రతిరోజు సాయంత్రం బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ 'శ్రీ భాగవత వైభవం'పై ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్న ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు రాత్రి 9 గంటలకు అధ్యాత్మిక భావన, భక్తి పాటలతో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా "దాండియా" కార్యక్రమం నిర్వహించనున్నారు.

పాలన చేరువ కోసమే కొత్త జిల్లాలు వినోద్ కుమార్

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేయాలనే కేసీఆర్ దూరదృష్టితోనే తెలంగాణలో నూతన జిల్లాలు ఏర్పాటయ్యాయని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. ఆదివారం సిరిసిల్లలో నిర్వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. గతంలో చిన్న పనికైనా కరీంనగర్ వెళ్లాల్సి వచ్చేదని, ఆ ఇబ్బందులు తొలగించేందుకు కేసీఆర్ ఆలోచన, కేటీఆర్ చొరవతో సిరిసిల్ల జిల్లా రూపుదిద్దుకుందన్నారు. కేటీఆర్ కృషితోనే మెడికల్, నర్సింగ్, వ్యవసాయ కళాశాలలు, కలెక్టరేట్, అపెరల్ పార్క్ వంటివి ఏర్పాటయ్యాయని గుర్తుచేశారు. ఈ ప్రాంతాన్ని 'రాజన్న జిల్లా'గా మార్చడంలో మాజీ ఎమ్మెల్యే రమేశ్‌బాబు పాత్ర కీలకమన్నారు. అభివృద్ధి జిల్లా కేంద్రానికే పరిమితం కాకుండా మారుమూల గ్రామాలకు విస్తరించాలని, ప్రభుత్వాలు మారినా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు, మౌలిక వసతుల కల్పన నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, చల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్లు తుల ఉమ, అరుణ, నాయకులు గూడూరి ప్రవీణ్, జిందం చక్రపాణి, చీకల రామారావు తదితరులు పాల్గొన్నారు.

సమాజ మార్పు కోసం యువత నడుం బిగించాలి

అంబటి నాగయ్య

ఘనంగా పౌర హక్కుల యోధుడు బాలగోపాల్ 17వ సంస్మరణ సభ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

యువత దేశానికి పట్టుకొమ్మలని, వారు సమాజ మార్పుకు నడుం బిగిస్తే అన్ని వ్యవస్థల్లో మార్పు తథ్యమని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని వీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ప్రముఖ పౌర హక్కుల నాయకుడు బాలగోపాల్ 17వ సంస్మరణ సభను నిర్వహించారు.ఈ సభలో నాగయ్య మాట్లాడుతూ... సమాజంలో మార్పు కోసం యువత ముందుకు వస్తే అన్ని వర్గాలు వారి వెనుక నడవాల్సిన పరిస్థితి నెలకొందని అభిప్రాయపడ్డారు. దేశంలో పౌరుల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన అలుపెరగని పోరాట యోధుడు బాలగోపాల్ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు హక్కులు కోల్పోతే, ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే వారికి మద్దతుగా నిలిచి ధైర్యంగా పోరాడిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నిద్రాణమైన ప్రజలను మేల్కొల్పి, నైతిక శక్తి రాజకీయాల్లో మార్పు తెస్తుందని నిరూపించిన వ్యక్తి బాలగోపాల్ అని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని భీరం ఘాటి ఆదివాసీలకు విధించిన మరణశిక్షను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో ప్రస్తుతం పౌరుల హక్కులకు భంగం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి



తరం బాలగోపాల్ అడుగుజాడల్లో నడిచి ప్రజాస్వామ్యబద్ధంగా హక్కుల సాధనకు ముందుకు రావాలని సూచించారు. ఆయన ఆశయాలను, పోరాట పటిమను ముందుకు తీసుకెళ్లి అభాగ్యులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో మానవ హక్కుల వేదిక ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు జీవన్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తిరుపతయ్య, జేఏసీ అధ్యక్షులు ఆవునూరి సమ్మయ్య, టీజేఎస్ రాష్ట్ర నాయకులు, న్యాయవాది ముక్కెర రాజు, భారత నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షుడు జీడి సారయ్య, డీటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు రమాదేవి, భారత్ బచావో నాయకులు భీమోజు సదానందం, పొడిశెట్టి వెంకట్రాజం, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, టీఎస్ సింగ్, ఇమ్మడి సంపత్ కుమార్, పాక సతీష్, వేల్పుల ప్రభాకర్, గుంటి సామ్రాజ్యం, గాయకులు శనిగరం బాబ్లీ, రామంచ భరత్, మార్త రవీందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

చెల్పూర్‌లో గౌడ యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో గౌడ (కౌండిన్య) యూత్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీ సభ్యుల నియామకం జరిగింది.నూతన కార్యవర్గంలో గౌడ యూత్ అధ్యక్షుడిగా పంజాల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా పంజాల నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పంజాల అరవింద్, కోశాధికారిగా పంజాల శివకుమార్, జాయింట్ సెక్రటరీగా సుమంత్, కార్యదర్శులుగా కుమార్, తరుణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ... గౌడ యూత్ అభివృద్ధికి అందరం ఐకమత్యంతో కృషి చేస్తామని స్పష్టం చేశారు. యువతను సంఘటితం చేసి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటామని తెలిపారు. గౌడ జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం పాటుపడతామని చెప్పారు. ఇందులో భాగంగా చెల్పూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు.

ఘనంగా నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కస్తూరి ముఖ్య అతిథిగా హాజరై టోర్నీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కస్తూరి మాట్లాడుతూ... యువత చదువుతో పాటు క్రీడల్లోనూ సమానంగా రాణించాలని పిలుపునిచ్చారు. ఆటలు కేవలం శారీరక దృఢత్వాన్నే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా అందిస్తాయని వివరించారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఐకమత్యం, స్నేహభావం వంటి సద్గుణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలుగులోకి తీసుకురావడానికి, వారిని ప్రోత్సహించడానికి ఇలాంటి టోర్నమెంట్లు అద్భుత వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరూ గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ,



పూర్తి క్రీడాస్ఫూర్తితో తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షి ంచారు. తమ గ్రామంలో ఇలాంటి నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్ నిర్వహించడం పట్ల స్థానిక క్రీడాకారులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాసరెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటు చోరీపై ఆధారాలు చూపండి... లేదంటే క్షమాపణ చెప్పండి

కాంగ్రెస్‌పై బిజెపి ధ్వజం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

:రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ పార్టీ ఖిఓటు చోరీఖి అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాలను బిజెపి తీవ్రంగా ఖండించింది. ఎన్నికల సంఘంపై చేస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ వద్ద ఆధారాలు ఉంటే వెంటనే ప్రజల ముందు ఉంచాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్‌లో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు పారుపల్లి కొండల్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ...ప్రజాస్వామ్యానికి భారత ఎన్నికల సంఘం వెన్నెముక లాంటిదని వారు పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరుకు ఓటు హక్కు కల్పించడం, జాబితాలోని తప్పులను సరిదిద్దడం ఎన్నికల ప్రక్రియలో కీలకమని తెలిపారు. ఓటర్ జాబితాలను మరింత పారదర్శకంగా ప్రక్షాళన చేసేందుకే ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టారని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియపై సుప్రీంకోర్టు తీర్పును సైతం ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ నేతలు ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలు చూసి ఓర్వలేక, ప్రజల్లో తమకు రోజురోజుకూ తగ్గుతున్న ఆదరణను తట్టుకోలేక రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు ప్రధాని మోదీపై, ఈసీపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పచ్చ కామెర్లు వచ్చిన వారికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు కాంగ్రెస్ తీరు ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ, కర్ణాటక,



కేరళ, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, జమ్ముకాశ్మీర్, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు గెలిచినప్పుడు ఈసీ పనితీరును అంగీకరిస్తూ.. బిజెపి కి అనుకూలంగా ఫలితాలు వచ్చినప్పుడు మాత్రం ఖిఓటు చోరీఖి అనడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ప్రజల తీర్పును అపహాస్యం చేస్తూ అపోహలు సృష్టిస్తున్న రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు తిప్పబత్తిని రాజు, గంట సంపత్, సీనియర్ నాయకులు అంకటి వాసు, రావుల పూర్ణచందర్, పోచంపల్లి సహదేవ్, పెరుమాళ్ల దేవగౌడ్, పెరుమాళ్ల కోటి తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



కాట్రపల్లిలో బాలుడిపై వీధి కుక్క దాడి

హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలింపు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఆదివారం వీధి కుక్క దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన కన్న రిత్విక్ (13) అనే బాలుడిపై వీధి కుక్క దాడి చేయడంతో గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే... ఆదివారం ఉదయం రిత్విక్ తన ఇంటి వద్ద చేతులు కడుక్కుంటున్నాడు. అదే సమయంలో అటుగా వచ్చిన ఓ వీధి కుక్క ఊహించని విధంగా ఒక్కసారిగా బాలుడిపై దాడికి పాల్పడింది. బాలుడి అరుపులు విన్న కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై అక్కడికి చేరుకుని కుక్కను తరిమికొట్టారు. కుక్క కాటు వల్ల గాయపడిన రిత్విక్‌ను కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడికి ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

యువత చెడు వ్యసనాలను విడనాడాలి

(కార్డన్ అండ్ సెర్చ్) లో.... ఎసిపి మాధవి

వీణవంక, ప్రభాత వార్త:



యువత మత్తు పదార్థాలతో పాటు చెడు వ్యసనాలను విడనాడాలనీ హుజురాబాద్ ఎసిపి మాధవి అన్నారు. కరీంనగర్ సిపి ఆదేశానుసారం ఆదివారం తెల్లవారుజామున పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమములో భాగంగ వీణవంక మండల కేంద్రంతో పాటు మండలములోని కొండపాక గ్రామములో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీణవంకగ్రామములో సరైన వాహన పత్రాలు లేని 22బైకులు,13 ట్రాలీ ఆటోలు కాగా,కొండపాక గ్రామములో 40 బైకులు,రెండు ట్రాక్టర్లకు జరిమానాలు విధించడం జరిగింది.ఇసుక తో నిండి ఉన్న మరో ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.అనంతరం ఎసిపి గ్రామస్థులతో మాట్లాడుతూ యువకులు అశ్లీల చిత్రాలను చూస్తున్నారని , అంతే కాకుండా అమ్మాయిలను వేధించడం లాంటివి చేయడం మూలంగా జీవితాలు నాశనమవుతాయని,వారిపై తల్లితండ్రులు దృష్టి సారించాలన్నారు.వాహన దారులు తప్పకుండా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని,వాహన పత్రాలతో పాటు,డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్ పత్రాలుంటే ప్రమాదములు జరిగినప్పుడు ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయని,ఒక వేల లేక పోతే కుటుంబాలు రోడ్డున పడతాయని వివరించారు.అంతే కాకుండా సైబర్ నేరగాళ్ల మోసాలు, పాక్సో చట్టం పై వివరించారు.దసరా పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాదారపు సరోజన రాజేంద్ర ప్రసాద్ సీఐ లు రామకృష్ణ,కరుణాకర్,శ్రీనివాస్,ఎస్సై లు ఆవుల తిరుపతి,శేఖర్ రెడ్డి,స్వాతి,ఉప సర్పంచ్ మహేష్ తో పాటు 60 మంది పోలీసులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం

వీణవంక , ప్రభాత వార్త



:వీణవంక మండలము మామిడాలపల్లి గ్రామములోని బస్ స్టాండ్ కూడలి లో గల అంబేద్కర్ వద్ద బతుకమ్మ ఆడడానికి అగ్రవర్ణ మహిళలు ఆ చిత్రపటానికి ముసుకు వేసి అవమానం పరచడాన్ని నిరసిస్తూ ఆదివారం అదే గ్రామ బస్ స్టేషన్ కూడలిలో అంబేద్కర్ కు నిర్దేశించిన స్థలం వద్ద అదే గ్రామ దళితులతో పాటు గ్రామ సర్పంచ్ నిరసన దిగి,అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు పోలీసు లు తెలిపారు

హైదరాబాద్‌లో కూర్చొని విమర్శలు చేయడం కాదు... పెద్దపల్లికి వచ్చి మాట్లాడాలి

ఎన్ ఎస్‌యూఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ సవాల్

కాంగ్రెస్ నాయకులపై వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



పెద్దపల్లి, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో కూర్చొని విమర్శలు చేయడం కాకుండా పెద్దపల్లికి వచ్చి గ్రామాల్లో పర్యటించి మాట్లాడాలని బీ ఆర్ ఎస్ నాయకుడు చిరుమల్ల రాకేష్‌కు ఎన్ ఎస్ యూ ఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ సవాల్ విసిరారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూరి వెంకట్‌పై రాకేష్ చేసిన వ్యాఖ్యలు ఖండించదగినవని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం, ఉస్మానియా విశ్వవిద్యాలయం పేర్లను అడ్డుపెట్టుకుని రాకేష్ వసూళ్లు చేశారని ఆరోపించారు. గతంలో టీ ఎస్ టీ ఎస్ చైర్మన్‌గా ఉన్నప్పుడు తప్పుడు మార్కుల ప్రమరణ వివాదం విద్యార్థుల మరణాలకు దారితీసిందని విమర్శించారు. పెద్దపల్లి ఎంపీ, ఎమ్మెల్సీలు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ నిధులు తీసుకొస్తున్న విషయాన్ని గుర్తించాలని, వారి పనితీరుపై మాట్లాడే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొల అనిల్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడప సతీష్, నాగరాజు, ఎన్ ఎస్ యూ ఐ నాయకుడు ముక్కెర శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపీ వంశీకృష్ణ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

పెద్దపల్లి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం.. ఎన్నికల సంఘంపై ఆరోపణలు, అభివృద్ధి నిధులపై నిలదీత



పెద్దపల్లి, ప్రభాతవార్త: రాజ్యాంగబద్ధమైన కేంద్ర ఎన్నికల సంఘంపై, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ చేసిన వ్యాఖ్యలు సమర్థనీయం కావని, ఆయన తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సదానందం మాట్లాడుతూ, ఎన్నికల సంఘంపై విమర్శలు చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడం తగదన్నారు. దేశంలో ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నాయకులు అందుకు సంబంధించిన ఆధారాలను ప్రజల ముందుంచాలని కోరారు. ఎంపీగా ఎన్నికై 16 నెలలు పూర్తయినప్పటికీ నియోజకవర్గ అభివృద్ధికి సాధించిన పురోగతిపై వంశీకృష్ణ వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తీసుకొచ్చారు, ఏయే అభివృద్ధి పనులు చేపట్టారు, పార్లమెంట్‌లో స్థానిక సమస్యలపై ఎన్నిసార్లు ప్రస్తావించారు, సభకు ఆయన హాజరు శాతం ఎంత అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని సవాల్ చేశారు. రామగుండం ఎరువుల కర్మాగారం, ఎన్టీపీసీ, సింగరేణి, జాతీయ రహదారులు, రైల్వే రంగాల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వాల కృషి ఉందని గుర్తుచేశారు. అయోధ్య రామమందిరంపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కాకా వెంకటస్వామి కుటుంబం పేరును రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారంటూ ఎంపీపై విమర్శలు గుప్పించారు. సింగరేణి కార్మికులకు ఇంటి పట్టాలు ఇప్పిస్తామని ఇచ్చిన హామీ అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. గత 10 ఏళ్లలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం రూ.9 లక్షల కోట్ల నిధులు అందించిందని, పెద్దపల్లి జిల్లాకు రూ.25 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు సదానందం పేర్కొన్నారు. ఈ నిధులు, అభివృద్ధి పనులపై ఎంపీ వంశీకృష్ణతో బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఢిల్లీ రాజకీయాలకే పరిమితం కాకుండా నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల సంఘంపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తమ తీర్పుతో సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మోర మనోహర్, పెండ్యాల కుమార్, సంపత్ చారి, కోలా సుధాకర్, ముస్త్యాల సంతోష్, బండ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపు..

బుర్ల శ్రీనివాస్‌కు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి అవార్డు ప్రదానం



పెద్దపల్లి, ప్రభాతవార్త: విద్యార్థుల్లో అభ్యసన ఆసక్తిని పెంపొందిస్తూ, వినూత్న బోధనా పద్ధతులతో విద్యారంగానికి సేవలందిస్తున్న డాక్టర్ బుర్ల శ్రీనివాస్‌కు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు2026 ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని సీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఆయన విద్యార్థుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. బోధనను బాధ్యతగా భావిస్తూ విద్యార్థుల పట్ల ప్రేమ, ఓర్పుతో వ్యవహరిస్తూ, కృత్యాధార, అనుభవపూర్వక పద్ధతుల ద్వారా పాఠాలను సులభంగా అర్థమయ్యేలా బోధిస్తున్నారు. విద్యార్థులు తరగతుల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తూ వారి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ సేవలను గుర్తించిన శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి పైడి జయరాజ్ హాల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కార్యక్రమంలో ఆయనకు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించింది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎటికాల పురుషోత్తం, శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డా. పట్నం కమల మనోహర్ ఈ అవార్డును డా. బుర్ల శ్రీనివాస్‌కు ప్రదానం చేశారు.

విద్యుత్ వైర్ల సమస్యకు చెక్..

సర్పంచ్ చొరవతో 9.1 మీటర్ల స్తంభం ఏర్పాటు



సుల్తానాబాద్, ప్రభాతవార్త: మండలంలోని మంచిరామి గ్రామ బస్టాండ్ వద్ద ప్రమాదకరంగా వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ వైర్ల సమస్యకు పరిష్కారం లభించింది. సర్పంచ్ ఉప్పు లక్ష్మి చొరవతో విద్యుత్ శాఖ అధికారులు 9.1 మీటర్ల విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు.బస్టాండ్ ప్రాంతంలో విద్యుత్ వైర్ల కిందకు వేలాడుతుండటంతో ఆర్టీసీ బస్సులు, ట్రాక్టర్లు, ధాన్యం బస్తాలతో వెళ్లే హార్వెస్టర్ల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యేవి. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన చెందారు. సమస్యను గుర్తించిన సర్పంచ్ ఉప్పు లక్ష్మి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి స్తంభం ఏర్పాటు చేయించారు.విద్యుత్ వైర్ల సమస్య పరిష్కారం కావడంతో వాహనదారులకు ఇబ్బందులు తొలగాయని గ్రామస్థులు తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన సర్పంచ్ ఉప్పు లక్ష్మికి, సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు గ్రామ పెద్దలు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

పెద్దపల్లి వార్త



ఎల్‌నినో ప్రభావాలపై రైతులకు అవగాహన

రైతు వేదికలలో రైతు నేస్తం ప్రత్యక్ష ప్రసారం.



ఓదెల,ప్రభాతవార్త: ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న రబీ సీజన్‌లో రైతులు అనుసరించాల్సిన పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణ, అనువైన పంటల ఎంపిక, సాగు మరియు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 12న రైతు నేస్తం కార్యక్రమాన్ని ఓదెల మండలంలోని రైతు వేదికలలో నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులను ఉద్దేశించి చేసే ప్రసంగాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు మండలంలోని ఓదెల, పోత్కపల్లి, గుండ్లపల్లి రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు,రైతు సోదర సోదరీమణులు తమకు సమీపంలోని రైతు వేదికకు ఉదయం 10.30 గంటలకే చేరుకొని కార్యక్రమంలో పాల్గొనాలని ఏవో భాస్కర్ సూచించారు.



మున్సిపల్ చైర్మన్ పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి కౌన్సిలర్ దేవనంది రమాదేవి భర్త దేవనంది అంజి అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం ఆయనను పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లన్న పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలన్నారు. అంజి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట కౌన్సిలర్లు శ్రీకాంత్, తోట ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జూలపల్లి,ప్రభాతవార్త: జడ్.పి.హెచ్.ఎస్ వడుకపూర్ 2000 2001 బ్యాచ్ తీపి జ్ఞాపకాల కాలేజీ రోజులు కావు మనవి... ప్రతి మూలా ఒక అను భూతిగా మారిన పచ్చని బడి రోజులు! గురువుల తిట్లు,స్నేహితుల నవ్వులు, ఆటల మైదానంలో పరిగెత్తిన పాదాలు, బెంచ్ పై చెక్కిన పేర్లు... కాల చక్రంలో 25 ఏళ్లు ఎలా గడిచిపోయాయో కూడా తెలియ లేదు. ఉద్యోగాలు,వ్యాపారాలు,కుటుంబ బాధ్యతలతో ఎవరి ప్రపంచంలో వారు బిజీగా మారిపోయాం. కానీ, మన బాల్యానికి పునాది వేసిన మన వడుకపూర్ ఉన్నత పాఠశాల ని, అక్కడ మనం పంచుకున్న స్నేహాన్ని ఎప్పటికీ మరచిపోలేము కదా! మరోసారి ఆ మధుర జ్ఞాపకాలను చిన్ననాటి స్నేహితులను కంటి నిండా చూసుకోవడానికి,ఒక్కరోజు మన బాధ్యతలన్నింటినీ పక్కనపెట్టి మళ్ళీ ఆనాటి బాల్యాన్ని జీవించడానికి... పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అని గుర్తు చేసుకున్నారు.



కోట స్కాలర్షిప్ ఎలిజిబిలిటీ టెస్ట్ గ్రాండ్ సక్సెస్

చొప్పదండి నుంచి విద్యార్థుల హాజరు.. పర్యవేక్షించిన కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి



చొప్పదండి,ప్రభాతవార్త: నిరుపేద, మధ్య తరగతి కి చెందిన పదవ తరగతి విద్యార్థుల కోసం కోట విద్యాసంస్థల చైర్మన్ డి అంజిరెడ్డి కోట విద్యాసంస్థల్లో ఆదివారం ఈ స్కాలర్షిప్ టెస్టును ప్రతిష్టాత్మకంగా నిర్వహించగా చొప్పదండి కి పాఠ శాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఎంపీసీ కి, బైపిసి కి వేరు వేరు స్కాలర్షిప్ టెస్టులను నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా స్కాలర్షిప్ టెస్టును వ్రాశారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి తో పాటు ప్రిన్సి పాల్ లు మూడు క్యాంపస్ లలో జరిగే 100 శాతం స్కాలర్షిప్ టెస్టును పర్యవేక్షించారు. ఈ స్కాలర్షిప్ టెస్టులో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు 2027, 28 విద్యా సంవత్సరంకు గాను మెరిట్ పొందిన విద్యార్థులకు రాయితీ ఇవ్వనున్నారు. స్కాలర్షిప్ టెస్టుకు అనేక ప్రాంతాలనుండి జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల నుండి దాదాపు రెండు వేల కు పైగా విద్యార్థులు పాల్గొని కోట స్కాలర్షిప్ టెస్టు ను విజయవంతం చేశారు.కోటా విద్యాసంస్థల ప్రత్యేకతపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించిన చైర్మన్ అంజిరెడ్డి కోట విద్యాసంస్థల స్కాలర్షిప్ టెస్ట్ అనంతరం పెద్ద ఎత్తున హాజరైన పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట విద్యాసంస్థల ప్రత్యేకతపై, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి, అత్యంత అనుభవజ్ఞులైన ఐఐటి, నీట్ ఉపన్యాసకులు వారి అనుభవం, విద్యాసంస్థలో విద్యార్థులు సాధించిన ప్రగతిని, ర్యాంకు ల వివరాలను, అకాడమిక్ ప్రత్యేక తలపై, హాస్టల్ వసతులపై, విద్యార్థులకు అందించే భోజన వసతులపై పూర్తిస్థాయిలో అవగాహన విద్యార్థుల తల్లిదండ్రులకు కల్పించారు.

ఈ నెల 12న గంటలకు
ముఖ్యమంత్రి వర్చువల్ సమావేశం

రైతులు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

చొప్పదండి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 12న రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని రైతులను ఉద్దేశించి నిర్వహించనున్న వర్చువల్ సమావేశంలో చొప్పదండి మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని చొప్పదండి మండల వ్యవసాయ అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండలంలో గుమ్లాపూర్ రైతు వేదిక, చొప్పదండి రైతు వేదిక, ఆర్నకొండ రైతు వేదికలలో వర్చువల్ సమావేశానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. ఈ సమావేశంలో ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ రంగంపై దాని ప్రభావం, రబీ పంటల ప్రణాళిక, అనువైన పంటల ఎంపిక, పంటల సాగు, యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. కావున, సంబంధిత గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, మహిళా రైతులు, రైతులు, వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన రైతు వేదికల వద్దకు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరడమైనది. రైతులకు ఉపయోగకరమైన సూచనలు, ప్రభుత్వ వ్యవసాయ కార్యక్రమాలపై అవగాహన పొందేందుకు ఈ సమావేశం ఒక మంచి అవకాశమని, అందరూ సమన్వయంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

విషాదం నుంచి సేవా ప్రస్థానం ఆదర్శం

ఘనంగా ప్రతిభా దీప్తి పురస్కారాల ప్రదానం

సిరిసిల్ల అర్బన్, ప్రభాత వార్త: కన్నబిడ్డను కోల్పోయిన తీరని వేదనను సమాజ హితంగా మలచుకోవడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. పట్టణంలోని గోపాల్‌నగర్ ఎస్ఎస్ గ్రాండ్ బ్యాంక్వెట్ హాల్‌లో ప్రదీప్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభా దీప్తి పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఫౌండేషన్ ఛైర్మన్ గెంట్యాల భూమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి అర్బన్ బ్యాంకు ఛైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ, డాక్టర్ గుడూరి ప్రవీణ్, సుప్మా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ల జగన్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ మంచె శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. వ్యక్తిగత విషాదాన్ని అధిగమించి సమాజ సేవకు ముందుకు రావడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం విద్య, సామాజిక సేవ, నిర్వహణ, సాహిత్యం, క్రీడలు, పర్వతారోహణ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారాలు అందజేసి సత్కరించారు. ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీవాణి రమణారావుకు జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు అల్లాడి చంద్రశేఖర్, కల్లెపెల్లి అశోక్, గెంట్యాల రాజశేఖర్, ఫణి రాజారావు, గజ్జెల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.





అంగరంగ వైభవంగా
దుర్గాదేవి ఆగమన వేడుకలు

దర్శించుకున్న చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

మల్యాల,ప్రభాతవార్త: శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఆదివారం మల్యాల మండలంలో అమ్మవారి ఆగమన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రత్యేకించి అలంకరించిన వాహనంపై దుర్గామాతను డీజే చప్పుడు, నృత్యాలు, కోలాటాలతో వైభవంగా పెద్ద ఎత్తున శోభా యాత్ర నిర్వహించారు, అనంతరం విమాత్నంగా అలంకరించిన మండపాలలో ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, కాగా, మల్యాలలో అమ్మవారికి భక్తులు పోర్ల దండాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు, ముత్యంపేటలో జరిగిన దుర్గామాత ఆగమన శోభాయాత్రలో చొప్పదండి ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం పాల్గొన్నారు, ఈ సందర్భంగా అమ్మ వారిని ఆయన దర్శించుకున్నారు, కార్యక్రమ లో గ్రామానికి చెందిన కరీం నగర్ వన్ ఆస్పత్రి అధినేత వైద్యులు మర్రి మహేశ్వర్ రెడ్డి తోపాటు గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి,ఉప సర్పంచ్ ముత్యం రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు సంత ప్రకాష్ రెడ్డి,సంజీవ్,అనిల్, రాజేశం పాల్గొన్నారు,

గ్రామాల్లో 7 లక్షలతో హైమాస్ట్ లైట్లు ప్రారంభం..

ఎస్ డి ఎఫ్ నిధులతో గ్రామాల్లో వెలుగులు ప్రారంభించిన కేకే మహేందర్ రెడ్డి..



తంగళ్ళపల్లి ప్రభాతవార్త తంగళ్లపల్లి మండలంలోని 6 గ్రామాల్లో స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధుల ద్వారా మంజూరైన హైమాస్ లైట్లను సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రారంభి ంచారు. తంగళ్లపల్లి,గండి లచ్చపేట, తాడూరు, గోపాలరావుపల్లె, రాళ్లపేట, నేరెళ్ల గ్రామాల్లో 7 హైమాస్ లైట్ల ఏర్పాటుకు గాను రూ.7 లక్షల నిధులు మంజూరయ్యాయని,ప్రతి లైటుకు లక్ష రూపాయల చొప్పున ఖర్చు చేశామని తెలిపారు. గ్రామాల్లో రాత్రివేళ చీకటి సమస్య తొలగిపోయి, ప్రజలకు రక్షణ,భద్రత కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మోర లక్ష్మీరాజం, సదానందం, లక్ష్మణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మునిగేల రాజు,సర్ కోఆర్డినేటర్ టోనీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం, నాయకులు పెద్దూరు తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రశాంత్, ఏఎంసీ డైరెక్టర్లు తిరుపతిరెడ్డి,శ్రీనివాసరెడ్డి,పొన్నాల పరుశురాం, కాంగ్రెస్ నాయకులు మిరాల శ్రీనివాస్ యాదవ్,రంగు శ్రీనివాస్,కొత్త రవీందర్, జలందర్ రెడ్డి,ప్రేమ్, శంకర్,ఆనంద్,లక్ష్మణ్ శ్రీనివాస్,తిరుపతి గ్రామస్తులు పాల్గొన్నారు..

చొప్పదండి వార్త



పనిచేసే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేసే చూపిస్తుందని చొప్పదండి ఆ తల్లికి వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి మండలం లోని కోనేరుపల్లి, సాంబయ్యపల్లి లో ఆదివారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సింగిల్ విండో ఛైర్మెన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ వేణుగోపాలరాజు, మాచర్ల రమాదేవి, మున్సిపల్ ఛైర్మెన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కనుమల్ల రాజశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్లు, ఉప సర్పంచ్ లు, మాజీ ఏం పి టి సి గాజంగి రాములు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ త్రిపాల్ సింగ్, జి పి ఒ వీరేందర్ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

సర్ ప్రక్రియపై రాజకీయం చేయడం కాంగ్రెస్ పార్టీకి తగదు

బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ



చొప్పదండి,ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా కొనసాగు తున్న ఓటర్ల సర్ ప్రక్రియపై కాంగ్రెస్ తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేయడం తగదని బీజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనా రాయణ అన్నారు. ఈ మేరకు ఆదివారం విలేకరులతో మాటా ్లడుతూ దేశంలో ఓటర్ల సర్ ప్రక్రియను ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా, ప్రభుత్వ యంత్రాంగం సహకారంతో నిర్వహిస్తోందన్నారు. సర్ ప్రక్రియ బూత్ స్థాయిలో పరిశీలించుటకు ప్రతి పార్టీ నుండి బిఎల్ఎ 2 లను నియమించడం జరిగిందని ప్రతిపక్షాలు నియమించుకున్న బిఎల్ఎ 2 లకు ప్రతి సమాచారం బిఎల్ఓలు ఇస్తున్నారని ఎక్కడ అక్రమంగా ఎవరి ఓట్లు తొలగించలేదని కేవలం కాంగ్రెస్ పార్టీ ఇతర ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసం సర్ ప్రక్రియను తప్పుపడుతున్నాయని, గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఓటర్ల జాబితాల్లో అక్రమాలు జరిగిన చరిత్ర ఉందని ఆరోపించారు. ప్రతి అర్హత కలిగిన భారతీయ పౌరుడికి ఓటు హక్కు తప్పకుండా ఉంటుందని అన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు



మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన చెవుల మద్ది ఎల్లవ్వ (46) అనే మహిళ ఈనెల 10న ఎవరికి సమాచారం లేకుండా ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదని, ఆమె కోసం సమీప బంధువులు, పలు ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభించ లేదని ఈ మేరకు ఆమె కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు, సదరు మహిళ ఆచూకీ లేదా సమాచారం తెలిసినవారు వెంటనే మల్యాల పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ ఐ కోరారు.

జిల్లా ఆవిర్భావంతో అభివృద్ధికి బాటలు

కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు బీఆర్ఎస్ నేతల పాలాభిషేకం

వేములవాడ ప్రభాతవార్త

:రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవిర్భావానికి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం వేములవాడ పట్టణ బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు.2016 అక్టోబర్ 11న కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవిర్భవించిందని నాయకులు గుర్తుచేశారు. జిల్లా ఏర్పాటు ద్వారా పరిపాలన ప్రజలకు మరింత చేరువైందని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలో విద్య, వైద్యం, సాగునీరు, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టారని నాయకులు తెలిపారు. ప్రత్యేక జిల్లా కోసం ఉద్యమించిన ఉద్యమకారులు, జిల్లా ఏర్పాటుకు కృషి చేసిన నాయకుల సేవలను స్మరించుకున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా



భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రామతీర్థం రాజు, నిమ్మశెట్టి విజయ్, వెంకట రెడ్డి,

ప్రముఖ గాయకులు చామనపల్లి లక్ష్మినారాయణ కు సత్కారం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

ఈ నెల తొమ్మిదిన శుక్రవారం రోజున కరీంనగర్ ఫిలిం భవన్ నందు జరిగిన తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ మరియు సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సాంస్కృతిక జాతర కార్యక్రమంలో బోయినపల్లి నివాసి చామనపల్లి లక్ష్మీనారాయణ పాల్గొని తన మధురమైన గానంతో విశేష ప్రతిభ కనపరచి ప్రశంశపత్రం పొందిన సందర్భంగా ఆయనకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం ఉపఅధ్యక్షుడు, యూట్యూబ్ నటులు , విశ్వకర్త విజువలయిజేషన్ యూట్యూబ్ చానల్ కనపర్తి హనుమండ్లు చామనపల్లి లక్ష్మీనారాయణ ను ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, ఉత్తర తెలంగాణ కళారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు హాజరై లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా మండలానికి ప్రశంతో పత్రం రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య ,బోయినపల్లి మండల కళాకారుల ప్రధాన కార్యదర్శి బిల్ల వెంకటనర్సయ్య, గాయకులు గడిల రవి ,దూస కిషోర్ ,తబలా కళాకారులు బిల్లా శంకర్ శ్రీపతి చంద్రమోళి మెరుపుల గంగాధర్ పెరుమాండ్ల నారాయణ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

దేశ సార్వభౌమాధికారం పై కుట్రలను సహించేది లేదు

బోయిన్పల్లి మండల బీజేపీ ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల వైఖరిపై విమర్శలుబీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు శ్రీ ఎడపల్లి పరశురామ్ అధ్యక్షతన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితా సమగ్ర సవరణ అంశంపై ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ సాయిని మల్లేశం గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు...ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ సాయిని మల్లేశం గారు మాట్లాడుతూ, భారతదేశాన్ని ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిపే విశ్వగురు భారత్ లక్ష్యంతో, వికసిత్ భారత్ సంకల్ప సాధన దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఆర్థిక, సాంకేతిక, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల్లో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు...ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని రాజకీయంగా ఎదుర్కొనే సామర్థం లేని ప్రత్యర్థులు, ఎన్నికల ప్రక్రియలపై అపోహలు సృష్టిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. దేశ సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని స్పష్టం చేశారు.దేశ ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యం, రాజ్యాంగమే మన మార్గదర్శకం , ప్రజాస్వామ్యమే మన బలం అనే స్ఫూర్తితో ప్రతి పౌరుడు దేశ ఐక్యతను, సమగ్రతను కాపాడేందుకు కట్టుబడి ఉండాలని



ఆయన పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రక్రియలపై వాస్తవాలు, ఆధారాల ఆధారంగా చర్చ జరగాలని, దేశ ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల విశ్వాసం మరింత బలపడాలని ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆకాంక్షించారు.ఈ మీడియా సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జ శ్రీనివాస్ రావు గారు, జిల్లా నాయకులు గుంజేటి శివన్న గారు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఊదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి పెంచాల సౌమ్య, మండల ప్రధాన కార్యదర్శిలు మెరుపుల గంగాధర్ గౌడ్ , రాజేంద్రప్రసాద్, మండల ఉపాధ్యక్షులు పసికంటి వెంకటేష్, కందారపు వెంకటేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, యువమోర్చా మండల అధ్యక్షులు మిరియాల శరత్ చంద్ర రెడ్డి, మండల కార్యదర్శి పెంచాల మహేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు తిప్పరవేణి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గంగాధర్ చారి, స్వామి కుమార్, భాస్కర్ రెడ్డి, విజయ్, నిఖిల్, శేఖర్, దూస శ్రీకాంత్, కిరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి పద్మశాలి సేవా సంస్థన్ చేయూత

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి పద్మశాలి సేవా సంస్థన్ అండగా నిలిచింది. గ్రామానికి చెందిన జిందం లక్ష్మి భర్త రాజేశం కుటుంబానికి సంస్థ ఆధ్వర్యంలో రూ.5,000 నగదు, 25 కిలోల బియ్యాన్ని అందజేసి ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంస్థన్ అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా సంస్థ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ సామాజిక సేవలో ముందుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంస్థన్ అధ్యక్షులు గేంట్యాల రమేష్, వ్యవస్థాపకులు మద్దిరాల నరేష్, యేముల శ్రీనివాస్, బిల్లా కృష్ణ, ప్రధాన



కార్యదర్శి తడిగొప్పుల బాలరాజు, ఖజాంచీ వేముల గంగాధర్, ప్రచార కార్యదర్శి చిలుక దేవదాస్, సంస్థ కార్యవర్గ సభ్యులు కొడం శ్రీనివాస్, అంజయ్య, చిలుక ప్రభాకర్, కొడం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త



బండపల్లి లో రైతులకు అవగాహన సదస్సు

చందుర్తి :ప్రభాతవార్త

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో జగిత్యాల జిల్లా పోలాస ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుబంధం కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఫీల్డ్ కార్యక్రమంలో భాగంగా భూసార పరీక్షలు. పంటల దిగుబడులు అలాగే రసాయనిక ఎరువులతో సంబంధం లేకుండా ప్రకృతి వేపాకుతో తయారుచేసిన సేంద్రియ ఎరువులను వాడాలని తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటకం మల్లేశం. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగుల లచ్చిరెడ్డి.విశ్వవిద్యాల విద్యార్థులు శ్రీ చరణ్.విశాల్. పుష్ప రాజ్. హరి ఓం రైతులు పాల్గొన్నారు.

బూరుగు పల్లి గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

బతుకమ్మ, దుర్గ నవ రాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

నిర్వహించిన సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్

బోయిన్ పల్లి ప్రభాతర్త



బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నట్లు పలువురు పేర్కొన్నారు. గ్రామంలో బతుకమ్మ, దుర్గా నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్ నిర్వహిస్తున్న అభివృద్ధి పనులపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ఊరి లోని వీధులను శుభ్రం చేసి మహిళల కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ , పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బూరుగు పల్లిలో ఘనంగా దుర్గామాత ఆగమన వేడుకలు

డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామంలో దుర్గామాత ఆగమన వేడుక దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బూరుగుపల్లి బస్టాండ్ కేంద్రం నుండి దుర్గాదేవి మండపం వరకు వైవిధ్యమైన డప్పు చప్పులతో ఎదుర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధల తో దుర్గా దేవి ని పూజిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ యువత,దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

సుమారు 1100 లీటర్ల పులిసిన బెల్లం పానకం 10 లీటర్ల గుడుంబా ధ్వంసం

రామగిరి ప్రభాతవార్త



దసరా పండుగను పురస్కరించుకొని కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ మరియు పెద్దపెల్లి డిపిఈఓ శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు రామగిరి మండలం బేగంపేట గ్రామ శివారు లోని పంట పొలాలు, అలాగే అటవీ ప్రాంతం మరియు గుట్టల ప్రాంతాలలో ఆదివారం మంథని ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో రామగుండం ఎక్సైజ్ సిఐ సరిత అలాగే పెద్దపల్లి డిస్టిక్ టాస్క్ ఫోర్స్ సీఐ వెంకటేశ్వర్ వైద్య కలిసి సంయుక్తంగా గుడుంబా స్థావరాల పై పెద్ద ఎత్తున దాడులు నిర్వహించారు, ఇట్టి దాడులలో సుమారు 1100 లీటర్ల పులిసిన బెల్లం పారకంతో పాటు 10 లీటర్ల నాటు సారాయిని ధ్వంసం చేశారు, దీనికి సంబంధించి ఆ వ్యక్తుల యొక్క వివరాలను సేకరించే పనిలో ఉన్నట్లు సిఐ తెలిపారు. అంతేకాకుండా బేగంపేటలో నాటు సారా తయారుచేసి పరిసర గ్రామాలలో సరఫరా చేస్తున్నటువంటి వారి అనుమానిత పేర్లను మరియు వారి ఇండ్లను కూడా గుర్తించామని, అట్టి వారిపై రాబోయే రోజులలో ఎక్సైజ్ శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని , బేగంపేటలోని నాటు సారా సరఫరా చేసే వ్యక్తుల పైన రెండు లేదా మూడు కేసులు గతంలో నమోదు చేయబడి ఉన్నాయని వారందరిపై పిడి యాక్ట్ పెట్టడానికి కూడా వెనకాడ బొమని అలాగే వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలను ఆపివేయమని పై అధికారులకు మేము సిఫారసు చేస్తామని సిఐ హెచ్చరించారు. బేగంపేట సంబంధించి ఇంకా కొద్ది మంది వివరాలు సేకరించడంతోపాటు వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఎక్సైజ్ శాఖ సిద్ధమైందని దానిలో భాగంగా సంబంధించి పోలీసు శాఖ సహాయ సహకారాలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ తెలిపారు. అంతేకాకుండా బేగంపేట మరియు బోయిన్ పేట ప్రత్యేక దృష్టి పెట్టమని దానికి సంబంధించి కూడా పూర్తి సమాచారం సేకరిస్తున్నామని అందరిపై కూడా ఎక్సైజ్ శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ చంద్రమోహన్ తెలిపారు. ఇట్టి దాడులలో మంథని సిబ్బందితో పాటుగా రామగుండం ఎక్సైజ్ సిబ్బంది మరియు పెద్దపల్లి టాస్క్ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

సైక్లింగ్‌తో ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి

ఆరోగ్య పరిరక్షణలో ఆదర్శంగా యువతకు స్ఫూర్తిదాయకం ఏసిపి మడత రమేష్ గౌడ్

రామగిరి ప్రభాతవార్త



విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉంటూనే ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ రామగుండం ఏసీపీ మడత రమేష్ గౌడ్ సైక్లింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. ఆదివారం ఉదయం రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ఆయన సైక్లింగ్ చేస్తూ కనిపించారు. వృత్తిపరమైన బాధ్యతలతో పాటు వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ఆయన ముందుకు సాగడం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక వ్యాయామానికి సమయం కేటాయించలేక చాలామంది ఆరోగ్యంపై నిరక్ష ్యం వహిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సైక్లింగ్ వంటి వ్యాయామాలకు ప్రాధాన్యమిస్తూ ఏసీపీ మడత రమేష్ గౌడ్ తన ఆచరణ ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిపై సం దేశాన్ని అందించారు. ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించడం ద్వారా శారీరక దృఢ త్వాన్ని పెంపొందిం చుకోవచ్చని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన సైక్లింగ్ కార్యక్రమం పరోక్షంగా చాటిచెబుతోంది పోలీసు అధికారిగా నిర్వహణలో బాధ్యతలునిర్వర్తిస్తూనే ఫిట్‌నెస్‌కు ప్రాధాన్య మివ్వడం పలువురిని ఆకట్టుకుంటోంది.ఆరోగ్యమే మహాభాగ్యం.. వ్యాయామమే ఆరోగ్యానికి పునాది అనే సందేశంతో ఏసీపీ మడత రమేష్ గౌడ్ సైక్లింగ్ చేయడం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ వ్యాయామాన్ని తమ దినచర్యలో భాగం చేసుకోవాలని ఏసీపీ రమేష్ గౌడ్ తెలిపారు.

వాస్తవ లాభాలు ప్రకటించి కార్మికులకు 35 శాతం వెంటనే చెల్లించాలి

సిఐటియు ఆధ్వర్యంలో సెంటనరీ కాలనీలో ర్యాలీ

రామగిరి ప్రభాతవార్త



వాస్తవ లాభాలు ప్రకటించి సింగరేణి కార్మికులకు 35 శాతం వెంటనే చెల్లించాలని కోరుతూ సిఐటియు డివిజన్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య ఆధ్వర్యంలో ఫ్ల కార్డులతో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య మాట్లాడుతూ2025 2026 ఆర్థిక సంవత్సరం 6నెలలు గడిసి పోయిందని ఐనా వాస్తవ లాభాలు ప్రకటించడం లేదన్నారు. కార్మికుల పిల్లల చదువులకు ఇతర అవసరాలకు ఉపయోపడతాయనివెంటనే వాస్తవ లాభాలుఈనెల 15తేదీలోపు చెల్లించాలనిడిమాండ్ చేశారు.యాజమాన్యం లాభాలు 1753 కోట్లు వచ్చిన నివేదిక ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందనీ వాటా ప్రకటన చేయాన్నారు.రాష్ట్ర ప్రభుత్వం లాభాల వాట మరియు కార్మికుల చిరకాల కోరిక సొంతింటి పథకం ప్రకటన దసర పండుగ సందర్భంగా ప్రకటన చేయాలని అలాగే గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం మరియు విద్యుత్ సంస్థలు చెల్లించాల్సిన 59000/ ల కోట్లు వెంటనే చెల్లించి సింగరేణి నీ ఆర్థిక సంక్షోభం నుండి కాపాడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఈ,కుమార్, ఎం.వెంకటేశ్వర్లు,ఎండి .హామేద్ పాషా,ఎం.ప్రభాకర్,కారంసత్తయ్య ,ఎన్.రమణారెడ్డి, సిహెచ్.ఎల్లయ్య,బి.రాయమల్లు, మీనయ్య జగదీష్,శ్రీకాంత్, ఎండి.హబీబ్ పాషా ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంథని లో వైభవంగా దేవి శరన్నవరాత్రులు ప్రారంభం

మంథనిరూరల్ ప్రభాతవార్త:



దసరా పండుగను పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ మహాలక్షి ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా గర్భాలయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించిన అనంతరం వివిధ రకాల పుష్పాలతో నేత్రపర్వంగా అలంకరించారు. ఆలయం లోని అమ్మవారి ఉత్సవా విగ్రహాలను భక్తులు వివిధ పుష్పాలతో అలంకరిస్తూ పూజిస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిరంతరాయంగా కొనసాగే భజన సైతం ప్రారంభమైంది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో సైతం అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి భవాని దీక్షలను భక్తుల ప్రారంభించారు. శ్రీ లక్షీ ్మ నారాయణ స్వామి ఆలయంలో సైతం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మండపాల వద్దన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. శ్రీమహాలక్షి ్మ ఆలయంలో జరిగిన కార్యక్రమాల్లో వేద పండితులు మారుపాక ప్రశాంత్ శర్మ, వొజ్జల గణేష్ శర్మ, అవధానుల శ్రీనివాస్ శర్మ,ఈవో రాజ్ కుమార్, చైర్మన్ కనుకుంట్ల స్వామి, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

ఎంపీపీ దంపతులను సన్మానించిన దేవస్థాన చైర్మన్

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం విలోచవరం గ్రామంలో శ్రీ పర్వతాలు మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ ఆదివారం మాజీ ఎంపిపి కొండా శంకర్ విజయలక్షి ్మ దంపతులను సన్మానించారు. దేవస్థానం కమిటీ నూతనంగా ఎన్నుకోబడ్డ చైర్మన్ కావేటి రవి, కార్యవర్గ సభ్యులను మంథని మాజీ ఎంపీపీ కొండ శంకర్ విలోచవరం మాజీ సర్పంచ్ కొండ విజయలక్షి ్మ దంపతులను శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమం లో పలువురు

మంథని వార్త

సాగునీరు ఇవ్వకుంటే రైతులతో కలిసి ఆందోళన చేస్తాం

మాజీ ఎంపీపీ, లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమోళి

ముత్తారం, ప్రభాతవార్త:



విద్యుత్ కోతలతో పాటు సాగునీటి కొరత కారణంగా ముత్తారం మండల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ ఎంపీపీ, లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమోళి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతుల పంట పొలాలు ఎండిపోతున్న నేపథ్యంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసి కమాన్‌పూర్ మండలంలోని గుండారం రిజర్వాయర్‌ను నింపాలని డిమాండ్ చేశారు. అక్కడి నుంచి లిఫ్ట్ ద్వారా శుక్రవారం పేట్ రిజర్వాయర్‌కు నీటిని తరలించి, కెనాల్ ద్వారా ముత్తారం మండలంలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో కోతల వల్ల సాగు పనులకు ఆటంకం ఏర్పడుతోందని, నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. రైతుల కష్టాలను గుర్తించి ఆలస్యం చేయకుండా నీటి సరఫరా చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సాగునీరు అందించడంలో జాప్యం కొనసాగితే రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అత్తే చంద్రమోళి స్పష్టం చేశారు.

కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని ఆకాంక్షిస్తున్న తెలంగాణ ప్రజలు

ఈ నెల 14న సింగరేణి కార్మిక గర్జన సభను జయప్రదం చేయం డిబి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త:



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, రాష్ట్ర ప్రజలంతా కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని ఆకాంక్షి స్తున్నారని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం ముత్తారంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు అడ్డగోలుగా హామీలు ఇచ్చిన కాంగ్రెస్ తీరా అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం గడుపుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, సింగరేణి కార్మికుల సమస్యలను ప్రస్తావించేందుకు ఈ నెల 14న రామగుండంలో సింగరేణి కార్మిక గర్జన బి ఆర్ ఎస్ భారీ బహిరంగ సభను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు వారు తెలిపారు. తెలంగాణలో కోల్‌బెల్ట్ ప్రాంతం ఎంతో కీలకమని, వారి సమస్యలు,హక్కులకు సంబంధించిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఇలాంటి సభలు ప్రాధాన్యం కలిగి ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ సభకు కార్మికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు నూనె కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ కూరాకుల ఓదెలు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కన్నూరి ఓదెలు పాల్గొన్నారు.

వైభవంగా దేవీ శరన్నవరాత్రో త్సవాలు ప్రారంభం

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి లక్ష్ మ్ణ్ కుమార్.

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి శ్రీ లక్ష్మీ మ్ణనరసింహస్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేదపండితుల ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశ స్థాపన, నవగ్రహ పూజ, సప్తశతి పారాయణం, చండీ హోమం, దేవీ భాగవత పారాయణం, కన్యకా, సువాసిని పూజలు నిర్వహించారు. అమ్మవారు శైలపుత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్ మ్ణ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని,పూజలు నిర్వహించారు.సాయంత్రం యోగా ఉగ్ర నృసింహస్వామి వారి అశ్వవాహన సేవ నిర్వహించగా, అమ్మవారికి షోడశోపచార పూజలు, హారతి సమర్పించి



భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి మ్ దేవస్థాన మాజీ చైర్మెన్ జక్కు రవీందర్,అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం గొల్లపల్లి మండలవ్యాప్తంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను ప్రారంభించారు. గ్రామ పొలిమేరల నుంచి డీజే చప్పుళ్లు,మహిళలు మంగళహారతుల వెంట తీసుకుని రాగా భవానీ మాలధారులు, భక్తులు ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారి విగ్రహాలను ఆలయాలు, ఉత్సవ మండపాలకు తీసుకెళ్లారు.అనంతరం అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేకంగా అలంకరించి వేదపండితుల వేద మంత్రోచ్ఛారణ లతో పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో తొలిరోజైన ఆదివారం అమ్మవారు శైలపుత్రి అవతారంలో భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి.మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో వాసవి మాత ఆలయం లో నవరాత్రి



ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా వైశ్య సంఘ సభ్యులకు ,మహిళా భక్తులకు నిత్య అన్నప్రసాదం అందించనున్నారు .తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు .భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాలు, ఉత్సవ మండపాల వద్ద విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. దీంతో మండలంలోని పలు గ్రామాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

చెత్తాచెదారంతో నిండిన కోటిలింగాల పుష్కర ఘాట్లు పరిశుభ్రత కరువు భక్తులకు తప్పని ఇబ్బందులు

వెల్గటూర్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని వెలగటూర్ మండలంలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటిలింగాల పుష్కర ఘాట్లు చెత్తాచెదారంతో నిండిపోవడంతో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఘాట్లు, పరిసరాలలో పేరుకుపోయిన చెత్తతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది, పుష్కర ఘాట్ల వద్ద పేరుకుపోయిన చెత్తను తక్షణ మే తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని భక్తులు కోరుతున్నారు, ఆలయానికి గణనీయమైన ఆదాయం వస్తున్నప్పటికీ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆలయ కమిటీ మధ్య సమన్వయ లోపం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటిలింగాల ప్రతిష్టకు భంగం కలగకుండా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నారు, ఘాట్ల, వద్ద పారిశుద్ధ చర్యలను మమరం చేసి చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ పరిశుభ్రమైన



వాతావరణము కల్పించాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు, ముఖ్యంగా పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆలయ కమిటీ సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు వెంటనే పరిష్కరించాలని స్థానిక భక్తులు కోరుతున్నారు, పుష్కర ఘాట్ ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు,

యువత క్రీడాల్లో రాణించాలి

మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :

యువత క్రీడాల్లో రాణించాలని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మానకొండూరు మండలంలోని అన్నారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి ఎమ్మెల్యే కొత్త సేపు క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో



గ్రామ సర్పంచ్ బోట్ల స్వరూప కిషన్, మండల అధ్యక్షుడు ద్యా వ శ్రీనివాస్ రెడ్డి, మండల సర్పంచులు బుర్ర శ్రీధర్ గౌడ్, మాడ లక్ష్మి మ్ తిరుపతిరెడ్డి, మండల నాయకులు మర్రి ఓదెలు, రామిడి శ్రీనివాస్ రెడ్డి, జీడి శ్యాంసుందర్, రామగిరి సారయ్య, నల్ల సూర్య, నరేష్, అశోక్, సురేష్, ముక్కెర సతీష్, రేవెల్లి రాజలింగం, మండల నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు...ఊటూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

సొసైటీ మాజీ చైర్మన్ యుద్దసాని ప్రదీప్ రెడ్డి

మానకొండూరు, ప్రభాతవార్త:

కరీంనగర్, రామగుండం లయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో, రేకుర్తి ఐ హాస్పిటల్, వెంకటాద్రి హాస్పిటల్ వారి సౌజన్యంతో (నేడు సోమవారం) మానకొండూరు మండలం ఊటూరు గ్రామంలో ఉచిత కంటి, దంత వైద్య, జనరల్ ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు ఊటూర్ సొసైటీ మాజీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఊటూరు గ్రామానికి చెందిన రామగుండం లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్, మాజీ సొసైటీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి, ముద్దసాని లక్ష్మా రెడ్డి సోదరులు తమ తల్లి కీ.శే. ముద్దసాని వసుమతి దేవి స్మారకార్థం పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులతో కంటి పరీక్షలు, దంత చికిత్సలు నిర్వహించడంతోపాటు



అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించనున్నారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారిని రేకుర్తిలోని కంటి ఆసుపత్రికి ఉచితంగా తీసుకెళ్లి, ఆపరేషన్ అనంతరం తిరిగి ఇంటికి చేర్చే సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరానికి వచ్చే వారికి భోజన వసతి కూడా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముద్దసాని ప్రదీప్ రెడ్డి కోరారు.

ధర్మపురి వార్త

రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు



ఎస్సై శ్రీకాంత్

బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్ వద్ద రోడ్డుకు ఇరువైపులా వాహనదారులకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను జేసీబీ సహాయంతో తొలగించారు. ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు అడ్డుగా ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ,ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా చెట్ల కొమ్మలను తొలగిస్తున్నట్లు బుగ్గారం ఎక్స్‌రోడ్ వద్ద చెట్లు మూలమలుపు వద్ద చెట్ల పొదల వల్ల వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా పొదలను తొలగిస్తున్నామని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వెల్గటూర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని వాసవి ఉన్నత పాఠశాలలో 20072008 బ్యాచ్ లో పదవ తరగతి చదువుతున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు, 18 సంవత్సరాల తర్వాత తమ సహచర మిత్రులందరికీ ఒకే వేదికపై కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణం కోలాహలంగా మారింది తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ బాల్య జ్ఞాపకాలను పాఠశాలల్లో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు, తాము ఈ స్థాయిలో ఉండడానికి కారణమైన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భూమయ్య పురుషోత్తం, ఆండాలు, లచ్చయ్య, 2008 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అశోక్ ,నరేష్ ,సురేష్ ,కోటి ప్రసాద్ ,నగేష్ ,సంతోష్ ,అవినాష్, రవి నాగరాజ్, రాజేంద్రప్రసాద్ ,మహేష్ ,నవనీత రావు ,అన్వేష ,మోనిక, సౌమ్య, సౌజన్య, సుజాత ,సంధ్య ,సరిత ,సింధూర, తిరుమల ,పాల్గొన్నారు,

మహిళలకు సౌండ్ బాక్స్ అందజేత.

.తిమ్మాపూర్, ప్రభాత వార్త :



మండలం లోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎనిమిదవ వార్డు మెంబర్ కర్నెబత్తుల మనోహర్ తమ వార్డులోని మహిళలకు బతుకమ్మ కానుకగా 8500 రూపాయల విలువగల స్పీకర్ బాక్స్ లు ఇవ్వడం జరిగింది... ఈ సందర్భంగా మహిళలు కర్నెబత్తుల మనోహర్ ను ఆత్మీయ సన్మానం చేశారు.మహిళలు వార్డు సభ్యునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

ఉక్రెయిన్ నుంచి మృతదేహం తరలింపు

ఖర్చు భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం.. రూ.6 లక్షల ఆర్థిక సహాయం కోరుతూ సీఎంకు లేఖ రాసిన మంత్రి అడ్లూరి

సహాయం కోసం సీఎం ప్రవాసీ ప్రజావాణిని ఆశ్రయించిన మృతుని కుటుంబం



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఉక్రెయిన్‌లో ఉద్యోగం చేస్తున్న జగిత్యాల జిల్లా, జగిత్యాల అర్బన్ మండలం, హస్నాబాద్ గ్రామానికి చెందిన వావిలాల సుదర్శన్ సెప్టెంబర్ 1న రష్యా రాకెట్ దాడిలో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు రూ.6 లక్షలు చెల్లించాలని ఇండియన్ ఎంబసీ సూచించడంతో, ఆర్థిక సహాయం కోసం మృతుడి భార్య వావిలాల భార్గవి, తల్లి గంగు శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎం ప్రవాసీ ప్రజావాణిని ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి వారికి అవసరమైన మార్గదర్శనం చేశారు.సీఎం ప్రవాసీ ప్రజావాణిని సందర్శించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహం కోసం కుటుంబ సభ్యులు 39 రోజులుగా ఎదురు చూస్తుండటం పట్ల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) అధికారులతో మాట్లాడి, మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు రూ.6 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి అధికారికంగా లేఖ రాశారు.అదేవిధంగా, సీఎం ప్రజావాణి నోడల్ అధికారి కె. విద్యాసాగర్ ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్‌తో మాట్లాడి బాధిత కుటుంబానికి సహాయం అందించే అంశంపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, హస్నాబాద్ మాజీ సర్పంచ్ బత్తుల గంగాధర్, తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాస రావు, స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్ రెడ్డి, వాలంటీర్లు గంగుల మురళీధర్ రెడ్డి, గాజుల సంపత్ కుమార్, మలేసియా ఎన్నారై గాజెంగి రంజిత్, సీఎం ప్రవాసీ ప్రజావాణి లైజన్ ఆఫీసర్ భార్గవి నడ్దునూరి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో ఘనంగా దుర్గాదేవి నవరాత్రి వేడుకలు

అమ్మవారి ఊరేగింపు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి ఊరేగింపులో అధిక సంఖ్యలో భక్తులు,జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు.అదేవిధంగా కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి ఊరేగింపుతో పాటు, మార్కండేయ దేవాలయంలో కొలువుదీరిన శ్రీ గాయత్రి దుర్గాదేవి అమ్మవారి ఊరేగింపులోనూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిన్నారులు అమ్మవారి వివిధ రూపాల్లో అలంకరించుకుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమ్మవారి ఊరేగింపుల్లో భక్తులు జ్యోతి నృత్యాలు చేస్తూ, భక్తి పాటలతో సందడి చేశారు. దీంతో జగిత్యాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.జగిత్యాల పట్టణంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుండగా, ఈ ఏడాది కూడా వివిధ సేవా సమితుల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఇట్టి కార్యక్రమంలో కస్తూరి శ్రీనివాస్, అనుమల్ల చంద్రం, అనుమల్ల శ్రీనివాస్ , గాజుల నరసయ్య, నవదుర్గ సేవ సమితి ట్రస్ట్ సభ్యులు మరియు గుగ్గిళ్ళ నాగభూషణం, సిరిపురం నిరంజన్, వనమాల అనిల్ కుమార్, గుగ్గిళ్ళ రాంబాబు, కనుక దుర్గా సేవా సమితి సభ్యులు, బాల చంద్రశేఖర్, వీరబత్తిని అనిల్ కుమార్, సింగం గంగాధర్, వడ్డపెల్లి శ్రీనివాస్, తిరుపురం రాజలింగం, నందగిరి నర్సయ్య, బాల సత్యనారాయణ, పద్మశాలి సేవా సంఘ అడక్ కమిటీ సభ్యులు , కౌన్సిలర్ మానపురి పవిత్ర మహేష్, మరియు చిన్నారులు భావత్ బాంధవులందరూ పాల్గొనడం జరిగింది.



రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన జగిత్యాల క్రీడాకారులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అభినందనలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2026-27 సంవత్సరానికి నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జగిత్యాల క్రీడాకారులను జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ అభినందించారు. జగిత్యాల కేలో ఇండియా బాక్సింగ్ సెంటర్‌కు చెందిన క్రీడాకారులు అండర్-14, అండర్-17 విభాగాల్లో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారులను అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జగిత్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.కోచ్ నవీన్ ను అభినందించారు. అండర్-14 విభాగంలో సిహెచ్. గుణతేజ, వి. మిధున్, అసిత్, ఇస్మాయిల్, అండర్-17 విభాగంలో ఎల్. కార్తికేయ, హృదయ్, సిహెచ్. శ్రీ వైష్ణవి, కే .వాసవి,ఎస్. స్వరాలి తదితర క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.క్రీడాకారులు కష్టపడి సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఖేలో ఇండియా బాక్సింగ్ సెంటర్ ను అందరూ ఉపయోగించుకోవాలి అని,చదువు తో పాటు శారీరక దారిద్యం ముఖ్యమే అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో సీనియర్ బాక్సింగ్ కోచ్ ఆరుముల పవన్, కేలో ఇండియా కోచ్ నల్ల నవీన్, జగిత్యాల సింగిల్ విండో చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, మాజీ సర్పంచ్ మహేశ్వర్ రావు శరత్ రావు మహేందర్ రావు ఈశ్వర్ బాలముకుందం,తదితరులు పాల్గొన్నారు.





అంజన్నను దర్శించుకున్న నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్

మల్యాల, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఆదివారం నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి, రాజా గౌడ్ సతీ సమేతంగా వచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు, ఇటీవలే జగిత్యాల నుండి నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా బదిలీ అయిన రాజా గౌడ్ అక్కడ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన కొండగట్టుకు వచ్చి శ్రీ స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి సన్నిధిలో పూజలు జరిపి తీర్థప్రసాదాలను అందించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో ఆశీర్వచనం చేశారు, కార్యక్రమంలో మల్యాల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుర్రం తిరుపతి తో పాటు ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు



క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణా రావు

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం తన సోదరులు స్వర్గీయ చింతకుంట సుధాకర్ రావు జ్ఞాపకార్థం నిర్వహించే జూలపల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొమ్మ పోశాలు,సింగిల్ విండో చైర్మన్ లు లోక జలపతి రెడ్డి, దూళికట్ట సింగిల్విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల రావు,డైరెక్టర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొప్పుల మహేష్,వార్డు సభ్యులు ఎదుల్ల కనకయ్య,బొంగాని వనిత రమేష్,కాంగ్రెస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు కొప్పుల శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు,యువకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నేరం ఒప్పుకోవాలని దళిత యువకున్ని చితకబాదిన పోలీసులు

.తిమ్మాపూర్, ప్రభాత వార్త

:తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీకి చెందిన కిన్నెర అజయ్ అనే యువకుడు ఎల్ఎండి పోలీస్ స్టేషన్ పై నుండి కిందకి దూకాడు. గమనించిన పోలీసులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అజయ్ క్షేమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. రామకృష్ణ కాలనీలో మోటార్ల చోరీ కేసులో కిన్నెరాజైతో పాటు మనోజ్ లింగస్వామి సాయిలపై ఫిర్యాదులు రావడంతో ఎల్ఎండి పోలీసులు విచారణ చేపట్టారు. గతంలో వీరిపై రెండు కేసులు నమోదు కాగా ఈనెల తొమ్మిదిన ఎల్ఎండి పోలీస్స్టేషన్లో మోటార్ల చోరీ కేసు నమోదు అయింది. ఇందులో నలుగురిని పోలీసులు విచారించారు. పోలీసులు నేరం ఒప్పుకున్న కొట్టినట్లు మరిన్ని నేరాలు ఒప్పుకోవాలని కాళ్ళపై కొట్టినట్లు బాధితులు తెలిపారు. కాగా విచారణలో భాగంగా మోటార్లు చోరీ చేసినట్లు అంగీకరించారని, అజయ్ భయపడి స్టేషన్ పై నుండి కిందకి దూకినట్లు కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ తెలిపారు. అజయ్ క్షేమంగా ఉన్నాడని వైద్య పరీక్షలు నిర్వహించి నోటీస్ జారీ చేసి కుటుంబ సభ్యులకు అప్పగించామని ఏసిపి పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పెద్ద



సంఖ్యలో పోలీస్ స్టేషన్ చేరుకొని ఆందోళన చేశారు. పోలీసులు కొట్టడంతోనే భయపడ్డ అజయ్ దూకాడని ఆరోపించారు. మానకొండూర్ సీఐ శ్రీలత, కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ కు చేరుకుని సర్ది చెప్పారు. చోరీ కేసులో నిందితులుగా ఉన్న యువకులకు నోటీసులు జారీ చేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

ఆదాయాన్నిచ్చే పంటలపై రైతులు దృష్టి సారించాలిఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూరు, ప్రధాతవార్త :

మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే పంటలను సాగు చేసేందుకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. ఆదివారం మండలంలోని అన్నారం, ఖాదర్ గూడెం గ్రామాలలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా ఎల్‌నినో ప్రభావం ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని, దీని ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో రైతులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. వరి సాగుపై మాత్రమే ఆధారపడకుండా, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. ముఖ్యంగా తక్కువ నీటితో సాగు చేయగలిగే, అధిక ఆదాయాన్ని అందించే



కూరగాయల పంటల సాగును ప్రోత్సహించుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచులు కనవేని అక్షయ శ్రీనివాస్, బోట్ల స్వరూప కిషన్, బుర్ర శ్రీధర్ గౌడ్, మీసా సత్యనారాయణ, మాడ లక్షి ్మ తిరుపతిరెడ్డి, సొసైటీ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రామిడి శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, మర్రి ఓదెలు, కొండ్ర సురేష్, అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

రైతులకు రుణాల మంజూరులో ఇబ్బందులు పెట్టొద్దు

ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త

:మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. రైతులకు రుణాలు మంజూరు చేసే విషయంలో ఎలాంటి ఇబ్బందులు కల్పించవద్దని, అవసరమైతే నిబంధనలను సరళతరం చేయాలని అన్నారు.ఆదివారం తిమ్మాపూర్ మండలం పోరండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా గోపు తిరుపతిరెడ్డితో పాటు పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘాల అభివృద్ధికి పాత బకాయిలు ప్రతిబంధకంగా మారకుండా చూడాలన్నారు. బకాయిల వసూళ్ల విషయంలో ఉదాసీన వైఖరిని వీడి, అవసరమైతే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. అదే సమయంలో రైతులకు రుణాల మంజూరులో అనవసర జాప్యం లేకుండా చూడాలని పేర్కొన్నారు.ప్రస్తుతం లాభాల్లో కొనసాగుతున్న పోరండ్ల పీఏసీఎస్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా కూరగాయలు సాగు చేసే రైతులను ప్రోత్సహిస్తూ, వారి



ఆదాయం పెరిగేలా సహకార సంఘం తరఫున అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి అక్బరుద్దీన్, స్థానిక సర్పంచ్ అసోద శ్రీనివాస్, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, పీఏసీఎస్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి, ఒగ్గు దామోదర్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ఉంటా రాజేందర్‌రెడ్డి, ద్యావ శ్రీనివాస్‌రెడ్డి, పులి కృష్ణ, లింగాల శ్రీనివాస్, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, రావుల కృష్ణగౌడ్, అయితం వెంకన్న, పొన్నాల సంపత్, కేతిరెడ్డి లింగారెడ్డి, మేడి అంజయ్య, పోలు రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు

చేసిన మాజీ సర్పంచ్ ఎం.డి. మంజూర్‌కల్వచర్ల గ్రామంలో బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు

రామగిరి ప్రభాతవార్త

బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కల్వచర్ల గ్రామంలో వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సందర్భంగా లొంకకేసారం మాజీ సర్పంచ్ ఎం.డి. మంజూర్ గ్రామ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిజేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనేలా, మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారించారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీతకు, ప్రకృతి



ఆరాధనకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఐకమత్యంతో జరుపుకోవాలని ఎం.డి. మంజూర్ ఆకాంక్షి ంచారు.

ఎస్ఐఆర్ పై ప్రతిపక్షాల ఆందోళనలు సరికాదు

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర



తిమ్మాపూర్, ప్రభాత వార్త

:కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తూ విషప్రచారం చేస్తున్నాయని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై గందరగోళం సృష్టించి రాజకీయ ప్రయోజనం పొందడమే కాంగ్రెస్ ఏకైక లక్ష ్యమనిబిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బిజెపి తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కాంగ్రెస్ , సిజెపి ప్రతిపక్షాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం భారత ఎన్నికల సంఘం బిజెపి ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఓటర్ల జాబితాను పూర్తి పారదర్శకంగా, జవాబుదారీతనంతో నకిలీ ఓట్లను తొలగించి అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ఖిఎస్ ఐ ఆర్ఖి ప్రధాన లక్ష ్యమని స్పష్టం చేశారు. సర్ పై అనవసర రాద్ధాంతం చేయడమే లక్ష ్యంగా వ్యవహారాలు చేస్తున్న కాంగ్రెస్ , సిజెపి వైఖరి పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నకిలీ ఓట్లు , మరణించిన వారి ఓట్లు తొలగించవద్ద అని ఆయన ప్రశ్నించారు.ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఇదేమి ప్రథమం కాదని , భారత ఎన్నికల సంఘం గతంలో 1952, 1957, 1961, 1965-66, 1983-84, 1987-89, 1992-95 2002-2004 లలో ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియను నిర్వహించిందని గుర్తు చేశారు. సుదీర్ఘ విరామం తర్వాత 2025 మరియు 2026 లలో దేశవ్యాప్తంగా వివిధ దశల్లో ఈ సర్ ఖిఖి సర్వేను చేపట్టిందన్నారు.. అయితేప్రతిపక్ష పార్టీలు ఓటర్లలో గందరగోళం సృష్టించి ఓటు బ్యాంకు రాజకీయం చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను తయారు చేసేందుకు చేపట్టిన ఈ ప్రక్రియను రాజకీయం చేయడం సరికాదన్నారు. బిజెపి ఓట్ చోరీ చేస్తుందని మాట్లాడుతున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఓట్ చోరీ తోనే గెలిచి 50 ఏళ్ల దేశాన్ని పాలించిందా..? అనే విషయాన్ని స్పష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలను గందరగోళానికి గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలని ఏకైక ఎజెండాతో కాంగ్రెస్ దేశ వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేస్తుందని ఆయన ఆరోపించారు. పూర్తి పారదర్శకతతో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై , చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలంతా గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీ కేంద్రంగా ఆందోళనలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, సిజేపీలు ఈ విషయంలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను, వైఖరిని విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిజెపి మండలాధ్యక్షులు చింతం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, ఓదెలు,బుర్ర శ్రీనివాస్ గౌడ్ మధుకర్ రెడ్డి , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

అలుగునూర్ పాఠశాల పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనం

తిమ్మాపూర్, ప్రభాత వార్త

కాలం పాతికేళ్లు గడిచినా.. చిన్ననాటి స్నేహాలు మాత్రం చెక్కుచెదరలేదు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అలుగునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మళ్లీ ఒక్కటయ్యారు. ఎస్‌వీఎస్ బ్యాంక్వెట్ హాల్‌లో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది.నెమరువేసుకున్న మధుర జ్ఞాపకాలుపాతికేళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఆత్మీయంగా పలకరించుకుంటూ పాఠశాల రోజుల మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. తరగతి గది అల్లర్లు, స్నేహితుల సరదాలు, గురువుల బోధనలు, ఆనాటి అనుభవాలను పంచుకుంటూ ఆనందంగా గడిపారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకోవడంతో వేడుక సందడిగా మారింది.గురువులకు ఆత్మీయ గౌరవంతమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితానికి బాటలు వేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఉపాధ్యాయులు రఘు శంకర్ రెడ్డి, రాజిరెడ్డి, మునయ్య, సత్యనారాయణ, ఏనుగు మల్లారెడ్డి, గంగాధర్ రెడ్డి, రమాదేవి, భూలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.స్నేహానికి వయసుతో సంబంధం లేదని, నిజమైన అనుబంధాలకు కాలం ఎప్పటికీ అడ్డుకాదని ఈ సిల్వర్ జూబ్లీ సమ్మేళనం చాటిచెప్పింది. ఆనాటి జ్ఞాపకాలను మళ్లీ కళ్లముందుకు తెచ్చిన ఈ వేడుక పూర్వ విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.

కోనరావుపేటలో ఘనంగా జిల్లా దశాబ్ది వేడుకలు.

..ప్రభాత వార్త కోనరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పడి పదేళ్లు పూర్తయిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని కోనరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దశాబ్ది వేడుకలను మల్కాపేట రిజర్వాయర్ పై ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్యాల దేవయ్య మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్, 10 ఏళ్ల పాలనలో జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అనంతరం కేసీఆర్, కేటీఆర్ ల చిత్రపటాలకు నాయకులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి పనులునిలిచిపోయాయని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని, ప్రాజెక్టుల ద్వారా చేకూరినప్రయోజనాలను ప్రతి గ్రామానికి,



ప్రతి ఓటరు వద్దకు తీసుకెళ్లి చర్చించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అరాచకాలను ఎక్కడికక్కడ అడ్డుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మాజీ ఎంపీపీ చంద్రయ్య సర్పంచులు మాజీ ప్రజాప్రతిథులు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడిగా రోమాల ప్రవీణ్ ఏకగ్రీవ ఎన్నిక

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండల ట్రాక్టర్ల యజమానుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం వేములవాడ పట్టణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా నూకలమర్రి గ్రామానికి చెందిన రోమాల ప్రవీణ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రోమాల ప్రవీణ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంఘం సభ్యులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రజలకు, ప్రభుత్వ అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుకను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తక్కువ ధరలకే అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాక్టర్ యజమానులందరూ ఐక్యంగా ఉంటూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.ప్రభుత్వం చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణాలు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుకను అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ట్రాక్టర్ యజమానుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి



సభ్యుడిని భాగస్వామ్యం చేసుకుంటానని వెల్లడించారు.నూతన కార్యవర్గం:సంఘం గౌరవ అధ్యక్షుడిగా రంగు వెంకటేష్, అధ్యక్షుడిగా రోమాల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా గుడిసె శంకర్, కచ్చు పరశురాం, ప్రధాన కార్యదర్శిగా ఎడపల్లి విష్ణు, క్యాషియర్గా జాగిరి సురేష్ ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా శివనక సతీష్, ఎడపల్లి నాగరాజు బాధ్యతలు స్వీకరించారు.సంఘం ముఖ్య సలహాదారులుగా తలారి సురేష్, సామల రెకబ్, ఎలగందుల రాము, తిరుపతి, గట్టు కాశి గౌడ్, వెంకటేష్, ఎడపల్లి మహేష్, ఎలగందుల లక్ష్మ ణ్, లక్ష్మ ణ్, ఎస్. ఆదిత్య, మొండయ్య, తిరుపతి, అచ్చు వినోద్లను నియమించారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, ట్రాక్టర్ యజమానులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

తిరుమల ఆలయాన్ని తలపించేలా రూపకల్పన.

టీటీడీ ఆలయ నిర్మాణానికి అడుగులు

!అక్టోబర్ 17న నిర్మాణ పనులు ప్రారంభం

టీటీడీ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి గంగుల కమలాకర్

పది ఎకరాల విస్తీర్ణంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం.

కరీంనగర్, ప్రభాతవార్త :

కరీంనగర్ పద్మనగర్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆలయ నిర్మాణ పనులను ఈ నెల 17న ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆయన టీటీడీ అధికారులతో కలిసి ఆలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ పనుల ప్రారంభానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, ఆలయ నమూనాలు, ఇతర అంశాలపై అధికారులతో చర్చించారు.కేసీఆర్ సహకారంతో టీటీడీ అనుమతులుకరీంనగర్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాలనే సంకల్పంతో గతంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించి టీటీడీ అనుమతులు పొందినట్లు గంగుల కమలాకర్ వివరించారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో కవిరి భాస్కర్‌రావు, వినోద్‌కుమార్, దామోదర్‌రావులతో కలిసి తిరుమలకు వెళ్లి టీటీడీ అధికారులతో చర్చలు జరిపినట్లు గుర్తుచేశారు. వారి సహకారంతో ఆలయ నిర్మాణానికి అనుమతులు సాధించినట్లు పేర్కొన్నారు.టీటీడీ పేరిట పది ఎకరాల భూమి రిజిస్ట్రేషన్కరీంనగర్ నగరంలోని పద్మనగర్‌లో ఆలయ నిర్మాణం కోసం పది ఎకరాల భూమిని టీటీడీ పేరిట రిజిస్ట్రేషన్ చేసినట్లు గంగుల కమలాకర్ తెలిపారు. భూమికి సంబంధించి వివిధ దశల్లో ఎదురైన అడ్డంకులను అధిగమించి ఆలయ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లినట్లు వివరించారు. 2023 మే 31న ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించామని, ఆ సందర్భంగా హోమాలు, ప్రత్యేక పూజలు చేపట్టినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణం కోసం మూలవిరాట్టుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చేసినట్లు వెల్లడించారు.ఎన్నికలతో నిలిచిన పనులు.. ఇప్పుడు ముందడుగుభూమిపూజ అనంతరం ఆలయ నిర్మాణానికి



సంబంధించిన టెండర్ల ప్రక్రియ చేపట్టినప్పటికీ, ఎన్నికల నేపథ్యంలో పనులు ఆశించిన వేగంతో ముందుకు సాగలేదని గంగుల కమలాకర్ వివరించినట్లు తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తవుతున్నాయని పేర్కొన్నారు. అక్టోబర్ 17న మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం తొమ్మిది గంటలలోపు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు.తిరుమల ఆలయాన్ని తలపించేలా రూపకల్పపద్మనగర్‌లో నిర్మించనున్న ఆలయానికి సంబంధించిన నమూనాలు ఆకర్షణీయంగా రూపొందించినట్లు గంగుల కమలాకర్ తెలిపారు. తిరుమల ఆలయాన్ని తలపించేలా ప్రధాన ద్వారం ఉండటంతో పాటు గర్భాలయం, అర్థమండపం, ముఖమండపం, గరుడాళ్వార్ తదితర నిర్మాణాలతో ఆలయాన్ని తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. సంప్రదాయబద్ధమైన నిర్మాణ శైలిలో స్వామివారి ఆలయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.కరీంనగర్ భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంనగరంలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం చేపట్టడం సంతోషకరమైన విషయమని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం పూర్తయితే కరీంనగర్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల భక్తులకు స్వామివారిని దర్శించుకునే అవకాశం మరింత చేరువవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్, నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్, కార్పొరేటర్లు గడ్డి ప్రదీప్ యాదవ్, గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, మాజీ కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ ఎంపీపీ, మాజీ కార్పొరేటర్లు, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, టిటిడి ఏఈ నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాల త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు

చందుర్తి : ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పల్లె మీద యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు మొదటిరోజు బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. యువ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు మ్యాకల రాజుతో పాటు పలువురు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భవాని దీక్ష చేపట్టారు. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

ఆలయ చైర్మన్ సత్యనారాయణ గౌడ్ మృతి బాధాకరం

ఈవో రాజ్ కుమార్



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం సుందిళ్లశ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ కోరుకొప్పుల సత్యనారాయణ గౌడ్ మృతి బాధాకరమని ఆలయ ఈవో రాజ్ కుమార్ అన్నారు. ఆదివారంమృతుడు సత్యనారాయణ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతునిచిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు స్వగృహంలో సహాపంతి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ బుచ్చిబాబు, దేవాలయ డైరెక్టర్లు నారెడ్ల శ్రీనివాసరావు, రేకుంట రవి రాజిరెడ్డి, మాటూరు సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు

పాస్టర్ల త్యాగం గొప్పది

ఐఎంఐ జనరల్ సెక్రటరీ అంకరి కుమార్

మంథని రూరల్ ప్రభాతవార్త



:సమాజ శ్రేయస్సు కోసం, విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కోసం పాస్టర్లు చేస్తున్న త్యాగం గొప్పదని ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా జనరల్ సెక్రటరీ అంకరి కుమార్ అన్నారు. ఆదివారం పాస్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు, సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీయోను ప్రార్థన మందిరం పాస్టర్ దూడ మహేష్ ను ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం అంకరి కుమార్ మాట్లాడుతూ, దేవుని సేవలో నిరంతరం శ్రమిస్తూ విశ్వాసులను సరైన మార్గంలో నడిపిస్తున్న పాస్టర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. "మీ నాయకులను గౌరవించండి, వారు మీ ఆత్మలను కాయుచున్నారు" అనే బైబిల్ వాక్యాన్ని ఉటంకిస్తూ పాస్టర్ల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదానందం తో పాటు విశ్వాసులు, స్త్రీల సమాజం నాయకులు యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వొపా ఆధ్వర్యంలో ఉపకారవేతనాలు పంపిణి

మంథని రూరల్ ప్రభాతవార్త:

విశ్వబ్రాహ్మణ అఫీషియల్ ప్రొఫెషనల్ (వొపా)ఆధ్వర్యంలో పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఆదివారం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గంలోని 9 మండలాల్లో పదవ తరగతిలో 202526 విద్యాసంవత్సరం మెరిట్ సాధించిన 17 మంది విద్యార్థి విద్యార్థులకు ఉపకారవేతనాలతో పాటు ప్రతిభా పురస్కారాలు అందచేశారు. సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. మెరిట్ విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు మరింత ముందుకు వెళ్తారన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని నియోజకవర్గం లోని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వొపా అధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్,ప్రధానకార్యదర్శి ములుకల్ల రాజశేఖర్, కోశాధికారి మియపురం సదాశివ్, లింగన్నపేట. కృష్ణ, బిబ్బర హరిప్రసాద్, కనపర్తి. సత్యనారాయణ, గుండోజు భాస్కర్, కొండపర్తి దశరథం,మియపురం శ్రీనివాస్, సతీష్, ఏలేశ్వరం. లక్ష్మి నారాయణ,బీజేపీ నాయకుడు సత్యప్రకాష్, వంగళ. తిరుమలేష్, జంబోజు. సమ్మయ్య,పూసాల బాలాజీ, మూగల సూర్యప్రకాష్ తో పాటు విద్యార్థులు, తల్లి తండ్రులు సంఘం పెద్దలు పాల్గొన్నారు.